ఈనాడు
విజయనగరం
ఆదివారం 27 ఆగస్టు 2017 | 16 పేజీలు



ఈ ఏడాదికింతే...!

● ఇంటర్ విద్యలో కానరాని కొత్త 'కల'శాలలు ● తాజాగా పదింటి గుర్తింపు రద్దు

ఇంటర్‌విద్యలో ప్రభుత్వ కళాశాలల ఏర్పాటు కలగానే మిగిలిపోతోంది. ప్రైవేటు విద్యలో ఇబ్బడిముబ్బడిగా కళాశాలలకు అనుమతి ఇవ్వడంతో ఇప్పటికే ప్రవేశాల్లేక చాలాచోట్ల మూతపడుతున్నాయి. నాలుగైదు సంవత్సరాలుగా ప్రవేశాలు లేకుండా బోర్డుకు రుసుం చెల్లించకపోవడంతో ఆయా కళాశాలలను రద్దుచేస్తూ ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవలే ఉత్తర్వులు జారీచేసింది. కొన్ని కళాశాలలు మూసివేయలేక బోర్డుకు రుసుంలు చెల్లిస్తూ ప్రవేశాలు లేకపోయినా అధికారుల లెక్కల్లో తమ కళాశాల ఉందనిపించుకుంటున్న పరిస్థితి చోటు చేసుకొంది. డిమాండు ఉన్న ప్రభుత్వవిద్యలో ప్రతిపాదనలు మాత్రం కార్యరూపం దాల్చడం లేదు.

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే

జిల్లాలో 22 ప్రభుత్వవిద్య, 102 ప్రైవేటు కళాశాలలున్నాయి. ప్రభుత్వవిద్యలో జూనియర్ కళాశాలలకు డిమాండ్ అధికంగా ఉంది. జిల్లాలో ఏళ్లుగా ప్రభుత్వ కళాశాలలను ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు వచ్చిన ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాల నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. ప్రతిపానదనలపై అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదించారు. జిల్లాలో ఇలా తొమ్మిది చోట్ల ప్రతిపాదనలున్నాయి. గుర్ల, జామి, కోనూరు, సాలూరు, బొబ్బిలి, గరుగుబిల్లి, బొండపల్లి, మెరకముడిదాం, దత్తిరాజేరు మండలాల్లో డిమాండు మేరకు ఇంటర్‌బోర్డు అధికారులు పరిశీలించి ఫీజుబులిటీ ఉందని బోర్డుకు నివేదించారు. రెండేళ్లుగా ప్రతిపాదనలపై కదలిక లేదు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో వస్తాయనుకుని ఎంతో మంది ఎదురుచూశారు. ప్రవేశాలకు సమయం ముగుస్తున్నందున ఇక రావని బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వవిద్యలో కళాశాలలు తక్కువ కావడంతో సామాన్య, మధ్యతరగతి విద్యార్థులు రుసుంల భారంతో ప్రైవేటు, కార్పొరేటుల్లో చేరే స్థోమత లేకపోవడంతో ప్రత్యామ్నాయ విద్య వైపునకు ఆకర్షితులవుతున్నారు. కొందరు భారమైనా కుటుంబాలు అప్పులు చేసి చదివిస్తున్న పరిస్థితి ఉన్నట్లు విద్యార్థులు పేర్కొంటున్నారు.

ప్రైవేటులో గుర్తింపు కోల్పోకుండా...: జిల్లాలో ప్రైవేటు విద్యలో కళాశాలలు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎనిమిది కళాశాలలు ప్రవేశాలు లేకుండా (మిగతా 15వ పేజీలో)

బడుగులపై పిడుగులు

● మృతులందరూ పేద కుటుంబాలకు చెందినవారే
● రెండు రోజుల వ్యవధిలో ఏడుగురు మృతి
● ఒక్క గ్రామంలోనే ముగ్గురు మృత్యువాత


ఎర్నాయుడు మృతదేహం


మృతురాలు దాలెమ్మ


మృతిచెందిన సన్యాశినాయుడు

లక్కవరపుకోట/ జామి, న్యూస్‌టుడే

పడక పడక వర్షాలు పడుతున్నాయి.. ఇకనైనా వ్యవసాయం పనులు వేగవంతమై ఉభాలు జరుగుతాయని ఆశిస్తున్న తరుణంలో రైతులకు పిడుగులు మృత్యు శకటాల్లా మారుతున్నాయి. రెండు రోజుల కిందట భారీవర్షంతో పడిన పిడుగులు జిల్లాలో నలుగురు రైతుల ఉసురు తీసిన సంఘటన మరువక ముందే శనివారం సాయంత్రం పిడుగులు మరో ముగ్గురు నిరుపేదల ప్రాణాలు తీసుకుపోయాయి. శృంగవరపుకోట నియోజకవర్గంలోని ఎల్.కోట మండలం ఖాసాపేట గ్రామానికి చెందిన వ్యక్తి, రంగాపురం పంచాయతీ (మిగతా 15వ పేజీలో)


శ్రీరంగరాజపురంలో వైద్యశిబిరానికి చేతికర్రల సహాయంతో తరలివెళ్తున్న బాధితులు

వడిగా అడుగులు అటువైపే...!

● శ్రీరంగరాజపురం సమస్యపైనే అందరి దృష్టి
● వైద్యశాఖ ఉన్నతాధికారుల పరిశీలన
● రోగుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా
● ప్రత్యేక శిబిరంలో నిపుణుల సేవలు

శ్రీరంగరాజపురం(బలిజిపేట), న్యూస్‌టుడే

బలిజిపేట మండల కేంద్రానికి శివారున ఉన్న శ్రీరంగరాజపురం గ్రామానికి జిల్లా వైద్యశాఖ ఉన్నతాధికారులు, వైద్యనిపుణులు శనివారం చేరుకున్నారు. ఇక్కడ కీళ్లనొప్పులు, కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న రోగులు, ఇటీవల మృతి చెందిన వారి వివరాలను జిల్లా వైద్యారోగ్యశాఖాధికారిణి పద్మజ, డీసీహెచ్‌ఎస్ ఉషశ్రీ తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న మూడు గొట్టపుబావుల నీరు తాగడం వల్లే రోగాలు వస్తున్నట్లు స్థానికులు వివరించారు. ఇక్కడ ప్రత్యేక వైద్యశిబిరంలో (మిగతా 15వ పేజీలో)

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్ వివరాలు 3వ పేజీలో

గణనాథ జననాథ

వినాయక చవితి ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఊరూవాడా సందడి మొదలైంది.. విభిన్న రూపాల్లో గణనాథుడు మండపాల్లో కొలువుదీరాడు. నిర్వాహకులు ఎవరికి వారు తమ ప్రత్యేకతను చాటుకోవడానికి పోటీ పడ్డారు. విద్యుద్దీపాలు, అలంకరణలతో వీధులన్నీ పండగ శోభను సంతరించుకున్నాయి.

– న్యూస్‌టుడే బృందం

కొత్తవలస



చిలకలపల్లి పాకలవీధిలో భక్తులు కొలుస్తున్న విద్యార్థి వినాయకుడు

బొబ్బిలి



పుర అధ్యక్షురాలు అచ్యుతవల్లి నివాసంలో బొమ్మల కొలువు

పార్వతీపురం



చర్చివీధిలో సంగీత సామ్రాట్‌గా గణనాథుడు

బొబ్బిలి



గాంధీబొమ్మ కూడలిలో అష్టపాలకులతో కూడిన గణపతి

సాలూరు



పరదేశమ్మ గుడి ముఖద్వారం వద్ద బాహుబలి రూపంలో..

విజయనగరం



గాజులరేగ శ్రీరామభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన బాహుబలి వినాయకుడు

విజయనగరం



అంబటిసత్రం సమీపంలో..

విజయనగరం



రైల్వే స్టేషన్ రోడ్డులో గాడీఖాన జూనియర్ యూత్ ఆధ్వర్యంలో..

గుమ్మలక్ష్మీపురం



ఎల్విన్‌పేట పెద్ద వీధిలో 50 కిలోల చింతపిక్కలతో రూపొందించిన వినాయక ప్రతిమ

సాలూరు



పెదకోమటి వీధిలో విశ్వక్సేనుడి రూపంలో..

చీపురుపల్లి



ముల్లుపేటలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రచారం నిమిత్తం వేసిన విమాన నమూనా

నిప్పంటించుకుని వివాహిత మృతి

- అత్త, ఆడపడుచు వేధింపులని ఆరోపణలు
- కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న బంధువులు



రాజేశ్వరి ఇంటి వద్ద గుమిగూడిన జనం, రాజేశ్వరి (దాచిన చిత్రం)

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల నగర పంచాయతీలోని రామతీర్థం కూడలి వద్ద అత్త, ఆడపడుచుల వేధింపుల కారణంగా కారుకొండ రాజేశ్వరి(20) కిరోసిన్ పోసుకొని శనివారం మృతి చెందిందని బంధువులు ఆరోపించారు. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పదిరోజుల కిందట ఆరోగ్యం బాగోలేదని కన్న వారి ఇంటికి వెళ్లి శనివారం అత్తవారి ఇంటికి ఆమె వచ్చిందని తెలిపారు. అత్త కారుకొండ మారమ్మ, ఆడపడుచు పైడిరాజు ప్రతిరోజు సూటిపోటి మాటలతో వేధించే వారని ఆమె బంధువులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో వ్యక్తిగత మరుగుదొడ్డి లోనికి వెళ్లి రాజేశ్వరి ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పు అంటించుకుందని స్థానికులు తెలిపారు. రాజేశ్వరి మృతిపై బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆమెకు ఈ ఏడాది ఫిబ్రవరిలో వివాహం అయ్యిందని బంధువులు తెలియజేశారు. పెళ్లి అయ్యి ఆరు నెలలు పూర్తికాక ముందే మృతి చెందడం పట్ల బంధువులు, తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ కేసును ఇన్‌ఛార్జి ఎస్సై కె.రవి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు. సంఘటన స్థలం వద్ద ఉన్న మృతదేహాన్ని డీఎస్పీ ఏవీ. రమణ, సీఐ డి.లక్ష్మణరావు పరిశీలించారు. మృతదేహాన్ని విజయనగరం కేంద్ర ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్



విశాఖపట్నం: ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు.

ఫీజు : రూ. 9500/–

శిక్షణ కాలం: 3 రోజులు (సెప్టెంబరు 1, 2, 3 తేదీలు)

సమయం: ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు.

శిక్షణ స్థలం : డాల్ఫిన్ హోటల్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం.

- రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ ఈ నెల 31. వివరాలకు 8008500280, 9618775577 నంబరులో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చు.

ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు VSP2 అని స్పేస్ ఇచ్చి మీ పూర్తి పేరు టైప్‌చేసి 56263579 కు SMS చేయండి. ఉదా: VSP2 B.SRINIVAS

చికెన్ ధరలు బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 92; డ్రెస్డ్: 154; స్కిన్‌లెస్: 164; వెన్‌కాబ్: లైవ్: 93; డ్రెస్డ్: 130; స్కిన్‌లెస్: 153, సుగుణ: లైవ్ 94; డ్రెస్డ్: 136; స్కిన్‌లెస్: 160.

భారీగా ఖైనీ, గుట్కా పట్టివేత

- రూ.4లక్షల విలువైన సరకు స్వాధీనం
- పోలీసుల అదుపులో నలుగురు



పట్టుబడిన లారీ, సరకు, నిందితులతో పోలీసులు

విజయనగరం నేర వార్తా విభాగం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో శనివారం కలెక్టరేట్ కూడలి వద్ద వాహన తనిఖీల్లో భాగంగా అక్రమంగా తరలిస్తున్న నిషేధిత ఖైనీ, గుట్కా ప్యాకెట్లను ఒకటో పట్టణ పోలీసులు స్వాధీనం చేశారు. ఇందుకు సంబంధించి ఒక లారీని సీజ్ చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు సంబంధించి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఐ వి.చంద్రశేఖర్ వెల్లడించారు. విశాఖకు చెందిన సన్యాసిరావు, రమేష్ ఇనే ఇద్దరు వ్యక్తులు బహిరంగ మార్కెట్ ప్రకారం రూ.4 లక్షల విలువైన ఖైనీ, గుట్కా ప్యాకెట్లు పట్టుకొని విశాఖ తరలించేందుకు రాయగడ దగ్గర నిలుచున్నారు. అదే సమయంలో రాయగడ నుంచి విశాఖ వైపు వెళ్లే లారీ కనిపించడంతో బేరం మాట్లాడుకొని అందులోకి ఎక్కించారు. విజయనగరం దగ్గరకు రాగా, కలెక్టరేట్ వద్ద ఉదయం నిర్వహించిన వాహన తనిఖీల్లో బస్తాలు ఏమిటని ఆరా తీయగా, లారీలో ఉన్న వ్యక్తుల సమాధానం అనుమానంగా ఉండటంతో అదుపులోకి తీసుకొని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ ఘటనలో నేరానికి సహకరించినందుకు విశాఖకు చెందిన డ్రైవర్ వి.మల్లినాయుడు, క్లీనర్ సింహాద్రినాయుడులను సైతం అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా నాయకులు

పిడుగుపాటు బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో పిడుగు పాటుతో మృతిచెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, సూర్యనారాయణ డిమాండు చేశారు. శనివారం ఇక్కడ నాయకులతో కలసి వారు విలేకర్లతో మాట్లాడారు. ఒక్కో కుటుంబానికి రూ.10లక్షలు పరిహారం అందించి వీధిన పడకుండా చూడాలన్నారు. వాతావరణ శాఖ పిడుగు పడే ప్రాంతాన్ని ముందుగా ప్రకటిస్తోందని, ఆ సమాచారాన్ని రెవెన్యూ యంత్రాంగం తెలుసుకొని గ్రామాల్లో దండోరా వేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ రైతులను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాభావంతో ఉభాలు సరిగా సాగలేదని, కరవు జిల్లాగా ప్రకటించాలని వారు కోరారు. ఈ సమావేశంలో చెరకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.లక్ష్మంనాయుడు, రైతు సంఘం నాయకులు అప్పారావు, కె.రవీంద్ర పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడిలోని వెంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలో ప్రధాన రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతిచెందింది. శనివారం ఉదయం రహదారిపై వృద్ధురాలు మృతిచెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. గుర్తుతెలియని వాహనం ఢీకొని ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. వృద్ధురాలు ఎవరన్నది తెలియరాలేదు. వయసు సుమారు 70 ఏళ్లకు పైగా ఉంటుంది. గత కొన్నాళ్లుగా ఈమె స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భిక్షాటన చేసుకుని జీవిస్తున్నట్టు స్థానికులు చెబుతున్నారు.

సాగుభూమి కబ్జా.. అడిగితే పోలీసు కేసులు

ఐటీడీఏ పీవోకు గిరిజనులు ఫిర్యాదు

పార్వతీపురం, న్యూస్‌టుడే: కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో భూములను సాగుచేసుకుంటుంటే గిరిజనేతరులు పోలీసుల సాయంతో బెదరించి ఆక్రమించుకుంటున్నారని లక్కగూడ, మండ, పి.ఆమిటి, గోపాలపురం తదితర ప్రాంతాల గిరిజనులు ఐటీడీఏ పథకనిర్వహణాధికారి లక్ష్మీశకు ఫిర్యాదు చేశారు. శనివారం పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయంలో ఆయన్ని వారు కలసి ఈమేరకు విన్నవించారు. తమకు చట్టపరంగా రక్షణ కల్పించాల్సిందిగా కోరారు. గతంలో తాము ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించి, అప్పటి పీవో ఇచ్చిన సూచన మేరకు భూములను సాగుచేసుకుంటుండగా పోలీసులు కేసులు పెట్టి బెదరిస్తున్నారని బాధితులు వాపోయారు. దీనిపై పీవో లక్ష్మీశ స్పందిస్తూ ఎల్విన్‌పేట గిరిజనసంక్షేమ ప్రత్యేక ఉప కలెక్టరు మనోరమాబాయితో మాట్లాడారు. గిరిజనులకు ఇబ్బందులు పెడుతున్న వారిపై ఏజన్సీ భూఅధిగ్రహణచట్టం పరిధిలో కేసును నమోదుచేయాలని ఆదేశించారు. దీన్ని పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఆయన సూచించారు.



భూమి ఆక్రమించుకున్నారంటూ ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేస్తున్న గిరిజనులు

రేపటి నుంచి క్రికెట్ మ్యాచ్‌లు...

ఏసీఏ-సర్‌విజ్జీ క్రికెట్ టోర్నమెంట్‌కు సన్నద్ధం

డెంకాడ , న్యూస్‌టుడే: ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ - సర్ విజ్జీ టోర్నమెంట్‌లో భాగంగా ఈనెల 28 నుం,చి సెప్టెంబర్ 18 వరకు చింతలవలస వద్ద ఉన్న నార్త్‌జోన్ క్రికెట్ అకాడమీ, ఎంవీజీఆర్ కళాశాల మైదానం, విజ్జీ మైదానంలో క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయని ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. చింతలవలస నార్త్‌జోన్ క్రికెట్ అకాడమీలో శనివారం ఆయా జట్ల కోచ్‌లు సందర్శించి పిచ్‌ను పరిశీలించారు. ఆదివారం ప్రాక్టీసు మ్యాచ్ జరుగుతుందని నార్త్‌జోన్ క్రికెట్ అకాడమీ పరిపాలనాధికారి త్రినాథ్ రెడ్డి తెలిపారు. సర్ విజ్జీ ఇన్విటేషన్ టోర్నమెంట్‌లో భాగంగా 8 జట్ల మధ్య ఈమ్యాచ్‌లు జరుగుతాయి. పూల్-ఎ లో ఆంధ్రా, బరోడా క్రికెట్ అకాడమీ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, నైరుబి ప్రొవిన్షియన్ క్రికెట్ అసోషియేన్, పూల్-బి లో ఆంధ్రప్రదేశ్ -11 , గుజరాత్, ఏఎన్‌జీసీ, హెచ్‌పీసీఏ జట్ల మధ్య మూడు లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. తొలి లీగ్ మ్యాచ్ ఆగస్టు 28 నుంచి 31 , రెండో మ్యాచ్ సెప్టెంబర్ 3 నుంచి 6 , మూడో మ్యాచ్ సెప్టెంబర్ 9 నుంచి 12 వరకు జరుగుతాయన్నారు. వీటిలో అగ్రస్థానంలో నిలిచిన జట్లు ఫైనల్ పోటీలో తలపడనున్నాయి. విజయనగరం ఏసీఏ నార్త్‌జోన్ క్రికెట్ అకాడమీ, విజయనగరం విజ్జీ మైదానం, చింతలవలసలోని ఎంవీజీఆర్ కశాశాల మైదానం, విశాఖపట్నం వీడీసీఏ మైదానంలో ఈ మ్యాచ్‌లు జరుగుతాయి

సాంకేతికతను అందుకుంటేనే విధుల్లో రాణింపు

ఏపీ శిక్షణ కళాశాలల ఐజీ సంజయ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐజీ సంజయ్

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: రానున్న రోజుల్లో శాంతిభద్రతల పర్యవేక్షణకు సాంకేతికతను అందుకునేలా నైపుణ్యం సంపాదించుకుంటేనే విధి నిర్వహణలో రాణించగలరని ఏపీ శిక్షణ కళాశాలల(పీటీసీ) ఐజీ ఎన్.సంజయ్ అన్నారు. విజయనగరం పీటీసీలో జరుగుతున్న ఆరు జిల్లాల కానిస్టేబుల్ అభ్యర్థుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించేందకు విచ్చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులతో ముచ్చటించారు. శిక్షణ గురించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ఆధునాతన ఫైరింగ్ నేటి శిక్షణలో ప్రత్యేకమని సూచించారు. క్రమశిక్షణ, ఓర్పు, సహనం ఉంటేనే విధుల్లో ఉన్నతంగా రాణించగలరన్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో 19 చోట్ల శిక్షణ తరగతులు అవుతున్నాయని, అందులో అనంతపురం పీటీసీలో ఎస్సైలకు మిగిలిన చోట్ల ఏఆర్, మెకానిక్, సివిల్, డ్రైవింగ్ తదితర విభాగాల్లో శిక్షణ తరగతులు జరుగుతున్నాయన్నారు. పీటీసీలు మరింత అభివృద్ధి పథంలో నడిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

శృంగవరపుకోట

అన్నదాన కార్యక్రమం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణంలో శ్రీవెంకటేశ్వర థియేటర్ ఎదురుగా న్యూఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమాన్ని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు శోభా హైమావతి ప్రారంభించారు. కొత్తవలస మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సావిత్రమ్మ, వెంకటేశ్వర్రావు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల వితరణ

వెంకటరమణపేట(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: వెంకటరమణపేట ప్రాథమికోన్నత పాఠశాలలో యోగా శిక్షణ పొందుతున్న నలుగురు విద్యార్థులకు వేపాడ మండలం సోంపురం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయ్యులు ఆతవ రవిశంకర్ దుస్తులు ఇచ్చారు. వీటిని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.సునేంద్రకు శనివారం అందజేశారు.

ఓం గణేశాయ నమః

వాడవాడల గణపయ్యకు పూజలు

వినాయక చవితి సంబరాలు వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా యువత ఆధ్వర్యంలో మండపాలు ఏర్పాటు చేసి నవరాత్రుళ్లు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. దీంతో గ్రామాలు సందడిగా మారాయి. చవితి రోజున వినాయక ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

– న్యూస్‌టుడే బృందం


ఎస్.కోట నానిగిరి వీధిలో..


కొత్తవలసలో..



లక్కవరపుకోట బంగారమ్మ ఆలయం వద్ద..


జామి చుక్కవీధిలో క్రేజీబాయ్స్ ఆధ్వర్యంలో..


ఎస్.కోటలో భారీ వినాయకుడు


వేపాడలో


జామి బీసీకాలనీలో..


జామి అంబేడ్కర్‌నగర్‌లో..


ఎస్.కోట యువమిత్ర మండలి మోటారు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో..


జామి శాఖవీధిలో..


లక్కవరపుకోటలో కైలాసం సెట్టింగు


దేశపాత్రునిపాలెంలో నాగశేషుల మధ్య..


ఎస్.కోట వాసవీ యూత్ ఆధ్వర్యంలో..


ఎస్.కోట కాపువీధిలో..


జామి బ్రాహ్మణ పెద్దవీధిలో..


జామి శాఖవీధి వినాయకునికి సమర్పించిన మకరతోరణం


దేశపాత్రునిపాలెం కూడలి వద్ద..


జామి సంతపేట వీధిలో..


తుమ్మికాపల్లిలో యమలోకం


తుమ్మికాపల్లిలో శివలింగాలను అభిషేకిస్తూ..

శృంగవరపుకోట

కొత్తవలసలో వర్షం

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలసలో శనివారం ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో ఒక్కసారిగా మార్పు చోటుచేసుకుంది. వర్షంతో పాటు కొద్దిసేపు ఉరుములు, పిడుగులతో ప్రజలు ఆందోళన చెందారు. వర్షం కారణంగా చాలాసేపు విద్యుత్తు సరఫరాకి అంతరాయం ఏర్పడింది.

పుస్తక ప్రదర్శనను వినియోగించుకోండి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను అందరూ వినియోగించుకోవాలని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు శోభా హైమావతి అన్నారు. శనివారం ఉదయం ఈ ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈమెతో పాటు సీఐ బండారు రమణమూర్తి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. సీఐ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం నేటి యువత అలవాటు చేసుకోవాలన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్ది కృష్ణ పాల్గొన్నారు.

కార్యాలయాల్లో వనం-మనం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శనివారం ఉదయం వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఇంఛార్జి ఎంపీడీఓ కృష్ణారావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సామాజిక అటవీ విభాగం సెక్షనాధికారి వి.అప్పలరాజు, కార్యాలయ సీనియర్ సహాయకులు నర్సింహం, సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్పీ విచారణ

అరిగిపాలెం(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని అరిగిపాలెం గ్రామానికి చెందిన న్యాయవాది గాలి ఈశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం డీఎస్పీ త్రినాథ్ శనివారం విచారణ చేపట్టారు. ఇందుకు సంబంధించి పోలీసులు, ఫిర్యాదుదారు అందించిన వివరాలిలా ఉన్నాయి. ఎస్సీ కులానికి చెందిన తనను రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీసు శాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ గ్రామానికి చెందిన ఈశ్వరరావు కొత్తవలస కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు డీఎస్పీ గ్రామంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారు మాట్లాడుతూ తనకు జిల్లా పోలీసులపై నమ్మకం లేదన్నారు. తనకు జరిగిన అన్యాయంపై సీఐడీతో విచారణ జరిపించాలని డిమాండు చేశారు. ఈ విచారణలో శృంగవరపుకోట సీఐ బండారు రమణమూర్తి, వల్లంపూడి ఎస్.ఐ. కృష్ణమూర్తి, దళిత సంఘాల నేతలు తాడి అచ్చారావు, బోని కృష్ణ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగికి సన్మానం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణంలో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన ఎ.ఎస్.ఐ. వారణాసి దయానంద్‌ను ఫ్రెండ్స్ అసోసియేషన్ శనివారం సాయంత్రం స్థానిక సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమానికి ఎస్.ఐ. అబ్దుల్ మారూఫ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు దయానంద్ సేవలను కొనియాడారు. బాపూజీ సేవాసంఘం వ్యవస్థాపకులు మోపాడ మరియదాసు, సంస్కృత పండితులు విన్నకోట భాస్కరశర్మ, అంబటి స్వామినాయుడు, షిర్డీసాయి సేవాసమితి అధ్యక్షులు శ్రీరామ్మూర్తి, ఆటో యూనియన్ నాయకుడు వి.లక్ష్మీనారాయణ, ఫ్రెండ్స్ అసోసియేషన్‌కు చెందిన కాకి వీరారెడ్డి, కె.మంగేశ్వర్రావు, చింతా మూర్తి, శీరాపు శ్రీనివాసరావు, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ జయంతి



మదర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ బృందం

ధర్మవరం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ధర్మవరం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం మదర్ థెరెసా జయంతి ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని బి.లక్ష్మి థెరెసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కాపుసోంపురం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని కాపుసోంపురం గ్రామంలోని సంకల్ప ఫౌండేషన్ వారి వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు వీరనారాయణం మదర్ ఇండియా సర్వీస్ సొసైటీ సభ్యులు పండ్లు, మిఠాయిలు శనివారం పంపిణీ చేశారు. మదర్ థెరెసా జయంతి ఉత్సవంలో భాగంగా వీటిని సొసైటీ అధ్యక్షులు వై.పాల్‌సుధాకర్ అందజేశారు. ముందుగా థెరెసా చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కోసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్గనైజింగు కార్యదర్శి వై.అబ్రహం, సభ్యులు పాల్గొన్నారు.

సోంపురం(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని సోంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో మదర్ థెరెసా జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. థెరెసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా సాయం అందజేత

వీలుపర్తి(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని వీలుపర్తి పంచాయతీ పెదదుంగాడ గ్రామానికి చెందిన వరపల సూర్యనారాయణ(54) దహన సంస్కారాల నిమిత్తం రూ.5000 నగదును కుటుంబ సభ్యులకు వెలుగు సిబ్బంది శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఎం ఎ.వెంకటరమణ మాట్లాడుతూ సూర్యనారాయణ అనారోగ్యం కారణంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు సమాచారం ఇచ్చారన్నారు. చంద్రన్న బీమా సభ్యుడు కావడంతో దహన సంస్కారాల నిమిత్తం గ్రామపెద్ద అప్పారావు చేతుల మీదుగా మృతుడి భార్య లక్ష్మికి ఈ నగదు అందించినట్లు చెప్పారు. మిగిలిన సొమ్మును నామినీ బ్యాంకు ఖాతాకు జమ చేస్తామని తెలిపారు. బీమా మిత్ర పాల్గొన్నారు.

ఇళ్లస్థలాలకు దరఖాస్తుల వెల్లువ

కొత్తవలస, న్యూస్‌టుడే: ఇళ్లస్థలాలు లేని అర్హుల నుంచి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శనివారం వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తులు స్వీకరించారు. ఆర్డీవో శ్రీనివాసమూర్తి మౌఖిక ఆదేశాల మేరకు తహసీల్దారు కోరాడ శ్రీనివాసరావు గ్రామ పంచాయతీల వారీగా వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులను నియమించి దరఖాస్తులు తీసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. దరఖాస్తు నమూనాను మీసేవా కేంద్రాలు, జెరాక్సు దుకాణాల్లో అందుబాటులో ఉంచారు. దరఖాస్తుదారుల నుంచి ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు ప్రతిని, ఫోన్ నెంబరు తీసుకున్నారు. ప్రతి పంచాయతీ నుంచి అత్యధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. ఎవరైనా శనివారం దరఖాస్తు చేసుకోలేకపోతే ఈ నెల 31వ తేదీ వరకు



కొత్తవలసలో దరఖాస్తులు తీసుకుంటున్న ఈవో అప్పారావు

తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయవచ్చని తహసీల్దారు శ్రీనివాసరావు సూచించారు. ఇందుకోసం కార్యాలయంలో ప్రత్యేక పుస్తకం పెట్టినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.

పాఠశాలకు సాయం చేస్తాం



దివ్యాంగులతో కలిసి భోజనం చేస్తున్న స్వాతిరాణి

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలసలోని చైతన్య బధిరులు, మానసిక వికలాంగుల(దివ్యాంగులు) పాఠశాలలో విద్యార్థుల కోరిక మేరకు క్రికెట్ కిట్, బట్టలు, పుస్తకాలు, క్రీడా సామగ్రిని పది రోజుల్లో అందిస్తానని జడ్పీ ఛైర్మన్ శోభా స్వాతిరాణి హామీ ఇచ్చారు. విశ్రాంత ఉపాధ్యాయుడు బొబ్బిలి అప్పారావు తన మాతృమూర్తి శశిరేఖ వర్ధంతి సందర్భంగా ఈ పాఠశాలకు పరుపులు అందజేసి మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్వాతిరాణి పాఠశాలను సందర్శించి ప్రత్యేకంగా బధిరులు, మానసిక వికలాంగుల కోసం ఆశ్రమ పాఠశాలను నిర్వహిస్తున్న నిర్వాహకులు బి.సన్యాసిరావును, వీరికి సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పాఠశాల అవసరాలను తెలియజేస్తే సమకూర్చడానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. పిల్లలతో కలిసి భోజన చేశారు. పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సామగ్రి సరఫరా

మార్లాపల్లి(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని సర్పంచుల సంఘం అధ్యక్షుడు, మార్లాపల్లి సర్పంచి గోగాడ సత్యం, ఎంపీటీసీ సభ్యులు లెక్కల అమ్మతల్లినాయుడు తెలిపారు. శనివారం ఆయన గ్రామంలో ఉన్న రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు వంటసామగ్రి, కుర్చీలు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు పంచాయతీ పరంగా సాయం అందజేస్తామన్నారు. రేగ గ్రామ సర్పంచి యడ్ల ఈశ్వరరావు, మార్లాపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సన్యాసిరావు, కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

తాటిపూడి గురుకుల సమస్యలపై వినతి

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: మూడు దశాబ్దాలుగా ఎంతోమంది ఉత్తమమైన విద్యార్థులను అందించిన తమ గురుకుల ఆశ్రమ పాఠశాల నేడు శిథిలమై అనేక సమస్యలతో అల్లాడుతోందని తాటిపూడి గురుకుల బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు జిల్లాపరిషత్తు అధ్యక్షురాలు స్వాతిరాణి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. నవోదయ విద్యాలయానికి వచ్చిన ఆమెతో మాట్లాడుతూ 443 మంది బాలికలకు సరైన సదుపాయాలు లేకపోవడంతో చాలా ఇబ్బందిగా ఉందన్నారు. రెండు డార్మెటరీలు, ప్రహరీ, తరగతి గదులు నాలుగు, అసెంబ్లీ హాల్, ఓవర్‌హెడ్ ట్యాంకు, ఎలక్ట్రిఫికేషన్, క్రీడా మైదానం అవసరమన్నారు. స్పందించిన స్వాతిరాణి గురుకుల ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి జిల్లాపరిషత్తు ద్వారా ఏమైనా నిధులు సమకూర్చేందుకు అవకాశం ఉందేమో తెలుసుకుని సాయం అందించేందుకు ప్రయత్నిస్తాని హామీ ఇచ్చారు.

పైపులైను కప్పేశారంటూ ఆందోళన



పైపులైనును సరిచేయిస్తున్న ఎంపీపీ వెంకన్న, రైతులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణంలోని కుళ్లకోనేరు నుంచి పొలాలకు నీరు వెళ్లే కాలువను పైలెట్ ప్రాజెక్టు పైపులైనుకు జరిపిన తవ్వకాల్లో కప్పేశారంటూ రైతులు ఆరోపిస్తూ శనివారం ఉదయం ఆందోళనకు దిగారు. గత 15 రోజులుగా ఈ పైపులైను కప్పేయడం వల్ల పొలాలకు నీరందక ఉభాలు ఆగిపోయాయన్నారు. శనివారం ఉదయం కాలువ కప్పేసిన స్థలం వద్దకు ఎంపీపీ రెడ్డి వెంకన్న, ఉపాధ్యక్షులు నానిగిరి రమణాజీలను తీసుకువచ్చారు. వీరిద్దరూ వచ్చి కాలువను పరిశీలించారు. గుత్తేదారు ప్రతినిధి శేషు కూడా వచ్చారు. కాలువను పరిశీలించారు. కాలువ నీరురాక కుళ్లకోనేరు కింద 150 ఎకరాలకు నీరందకుండా పోయిందని రైతులు కొటాన రాము, దామోదర సూరిబాబు, గనివాడ లక్ష్మణ, మోపాడ కృష్ణంరాజు, తదితరులు ఆరోపించారు. దీనిపై వెంకన్న, రమణాజీలు మాట్లాడుతూ రైతులకు నీరందే కాలువ కప్పేయడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణం కాలువను పునరుద్ధరించాలని ఆదేశించారు. దీనిపై గుత్తేదారు ప్రతినిధి మాట్లాడుతూ కాలువ పూడిపోయిన విషయం తమ దృష్టికి రాలేదని, రైతులకు ఎటువంటి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. మరోవైపు ఈ పైపులైను కోసం తవ్వడం మధ్యలో వదిలేయడం వల్ల గాంధీనగర్ వీధిలోకి వెళ్లడానికి వీలు లేకుండా పోయిందని, తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ వీధి వాసులు వాపోయారు. ఎంపీపీ దగ్గరుండి కాలువ పునరుద్ధరించే పనులు చేయించారు. దీంతో సమస్య పరిష్కారమైంది.

విజేతలకు టీవీల బహూకరణ



విజేతకు ఎల్ఈడీ టీవీ అందజేస్తున్న అతిథులు

కొత్తవలస, న్యూస్‌టుడే: హెచ్‌పీసీఎల్‌కి చెందిన స్థానిక వాసవి ఫిల్లింగ్ స్టేషన్(పెట్రోల్ బంక్)లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రవేశపెట్టిన లక్కీ లాటరీలో విజేతలకు శుక్రవారం ఎల్ఈడీ టీవీలను బహూకరించారు. ఈ బంక్‌లో పెట్రోల్, డీజిల్ పోసుకున్నవారికి కూపన్లు జారీ చేశారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యుల సమక్షంలో కూపన్లు లాటరీ తీసి ఇద్దరు విజేతలను ఎంపిక చేశారు. ఉత్తరాపల్లికి చెందిన రొంగలి మహేష్ మొదటి బహుమతి, పాతసుంకరపాలానికి చెందిన లెంక కనకారావు ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. ఇద్దరికీ సంస్థ తరపున ఎల్ఈడీ టీవీలను ముఖ్య అతిథులుగా హాజరైన కొత్తవలస మండల మాజీ అధ్యక్షులు గొరపల్లి జయప్రకాష్(శివ), తెదేపా మండల శాఖ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ(శ్రీను), శృంగవరపుకోట సామాజిక ఆసుపత్రి మాజీ పర్యవేక్షకులు డాక్టరు ఆర్.దిలీప్‌కుమార్, పెట్రోల్ బంక్ నిర్వాహకులు మోపాడ పెంటాజీ అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మికాపల్లి మాజీ సర్పంచి విరోతు కొండలరావు, తెదేపా అధికార ప్రతినిధి పి.అప్పలరాజు, వైకాపాకి చెందిన పి.సూరిబాబు, తెదేపా ఎస్సీసెల్ మండల శాఖ అధ్యక్షులు మచ్చ రామస్వామి, వైకాపాకి చెందిన మాధవరావు పాల్గొన్నారు.

EENADU THE WAY CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

పేపర్ ప్లేట్, పేపర్ గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్టు ద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ఎవరికైన బ్యాంక్ లోన్ సదుపాయం. ✆ 99511 33331, భీమవరం.

EDUCATION

శ్రీవిజేత రీడింగ్‌రూం. VZM. Ph.D, CA, Any Competitive Examsకి Prepair అవుతున్నారా అయితే ప్రశాంతంగా చదువుకొనుటకు రండి. Con: 7075751010, 8520805090.

COACHING CENTRES

Free Demo Classes for IBPS Phase-VII (PO's & Clerks) and all Competative Exams on 27th, 28th, 29th at 10 AM- 1 PM. Mr. Rao's Academy, G.A. Road, VZM. 7075138960, 9441871063.

RRB IBPS- new Batch will start on Monday (28/8/17) Time: 9 to 12 noon. Surya Academy, VZM. 9949003295, 8309963619.

HOME NEEDS

WATER PURIFIER



PERSONAL CLASSIFIEDS



REAL ESTATE

COMMERCIAL BUILDING FOR SALE
G+4, 570 Sq yds
DABAGARDENS
Visakhapatnam
98499 41666

2&3 BHK Flats & Plots for Sale. భోగాపురం ఎయిర్‌పోర్టుకు దగ్గరలోని పెద్దతాడివాడ, చింతలవలస, జమ్మునారాయణపురంలలో సెల్: 9704913367, 8919532521.

FLAT FOR SALE

Ready to Occupy with attractive Interior Deceration for sale at R&B Junction, VZM. Contact: 8099003133, 8522842797.

LAND FOR SALE

VZMకి 12 కి॥మీ దూరంలో (ఒంపిల్లి) ఊరుకి ఆనుకొని 30 ఫీట్ రోడ్డు, గెస్ట్‌హౌస్, కరెంటు, బోర్‌తో 1.53 acre మామిడి తోట అమ్మకమునకు కలదు. 8978272779.

PLOT FOR SALE

VUDA Plots for sale at Vizianagaram Ramanarayana Temple Nearby 200 Feet Bypass Road with Bank Loan facility. ✆ 7386778797, 8328000707.

పెదతాడివాడ మెర్సీమిషన్ స్కూల్ నుండి కి॥మీ॥ దూరంలో ఇండ్లస్థలంలు మరియు దుప్పాడ (అష్టలక్ష్మి గుడి దగ్గర) అన్ని సదుపాయాలతో ఇండ్ల స్థలంలు అమ్మకంనకు కలవు. సం॥ 9985376926.

భోగాపురం హైవే ఫేసింగ్ Vuda Approved ప్లాట్స్ సేల్. మీ పిల్లల బంగారు భవిష్యత్తు (చదువు/వివాహం)కై ఇప్పుడే ఇన్వెస్ట్ చేయండి. ✆ 9703174980.

VZM- VSP మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో MVGR కాలేజీ, క్రికెట్ స్టేడియం ప్రక్కన వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయాలతో ఇండ్ల స్థలములు కలవు. Spot Reg. Con: 8978272779, 9441160231.

VUDA Approved 311 చ॥గ॥ (40x70) 'తు/ఉ'న 40 రోడ్డు ఉన్న స్థలం. జమ్మునారాయణపురం మున్సిపాల్టీలో, విశాఖనగర్ కాలనీ ఆనుకొని ఉన్న తిరుమల హౌసింగ్ కాలనీ నందు అమ్మకం కలదు. C: 9247458388.

గుర్ల మండలంలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ నందు ఇళ్ళ స్థలాలు అమ్మకమునకు కలవు. వాయిదాల పద్ధతి కలదు. డైరెక్ట్ ఓనర్ శ్రీవెంకటసాయి డెవలపర్స్. 9347734226, 9333469999.

SITUATIONS VACANT / WANTED

Server Admins -2 Posts (Visakhapatnam) 2 years experience (MSCE and VM VARE Certified), Desktop Engineers- 5 Posts (Visakhapatnam/ Vizianagaram) Freshers/ experienced, Electricians/ CCTV Technicians: 2 Posts 1-Year experience, Monitors and Mobile Technicians: 2 Posts (VZM) 2 Years experience, Inverters and UPS: 2 Posts (VZM) 1- Year experience, Co-Ordinator-1 Post (VZM) Min 2 years experience Handling Service Division in Multiple areas. Contact 8332077777/ 7729994635, Email: careers@serviceat365.com

MBBS డాక్టర్ కావలెను. శ్రీకాకుళం జిల్లాలో మిషనరీ హాస్పిటల్‌లో పని చేయుటకు డాక్టర్ అర్జెంటుగా కావలెను. సం॥ 9440370558.

AGRIBUSINESS

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం ఎర్రచందనం మలబారువేప, టేకు లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీస్ & రీప్లేస్‌మెంట్. ✆ 97055 99599, 81850 37777.

స్ట్రాబెర్రి, స్టీలియా, ధాయిజామా ప్లాంట్స్ కావలసినవారు కాంట్రాక్ట్ ఫార్మింగ్ చేయగల ఆసక్తిఉన్న రైతులు సంప్రదించండి: 9177769869.

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

NURSERY

ఇకోఫ్రెండ్స్ నర్సరీ: మలబారువేప, ఆపిల్‌బెర్, డ్రాగన్ ఫ్రూట్స్, మామిడి, కొబ్బరి, అన్ని రకాల ఎవెన్యూ మొక్కలు లభించును. ల్యాండ్ స్కేపింగ్ ✆ 98483 11236, 92466 51236.

AUTOMOTIVE

మీ కారు అమ్మాలనుకుంటున్నారా అయితే దానికి సరైన ధర ఇవ్వగలము మరియు ఎక్సేంజ్ కూడా చేస్తాము. మీ కారు అమ్మాలన్నా కొనాలన్నా ✆ 9866319454

BUSINESS SERVICES

HP గ్యాస్ కనెక్షన్ తక్షణమే ఇవ్వబడును. ఆధార్, రేషన్‌కార్డు మరియు బ్యాంక్‌బుక్ తప్పనిసరి. Con: 08922-226788, 8332029688.

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Bitcoin & Forex Trading Good Investment Plans Done By in Your Account Only Monthly Returns (100% Security) ✆ 8074404163.

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం. తయారు అయినవి మేమే కొంటాం. వంశీ, Rjy. ✆ 93933 32227. (నో ఛార్జెస్)

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908703866

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేసై. రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అచ్చు మైనము మేము ఇస్తాం. No Charges 09791195576, 09790852975

MLM లీడర్స్‌కు శుభవార్త. కేవలం రూ. 1200/-తో అద్భుత వ్యాపార అవకాశం. ప్రతిరోజు అపరిమితంగా సంపాదించుకొనే అవకాశం. సంప్ర॥ ✆ 91105 80059.

తారాజువ్వాలు తయారు చేసేవారికి ప్లాస్టిక్ జువ్వాలు సప్లైయ్ చేయబడును. హోల్‌సేల్ రేట్లకే అమ్మబడును. స్టాక్ రెడీగా ఉన్నది కావాల్సిన వారు సంప్రదించండి. ✆ 81219 96061.

MLM Hyper Market 2000 కు పైగా ఉత్పత్తులు కలిగిన ప్రముఖ ఇండియన్ FMCG MLM పబ్లిక్ లిమిటెడ్ కంపెనీకి ప్రచారం చేయుటకు లీడర్స్ & ఫ్రాంచైజీస్ కావలెను. అద్భుతమైన ఆదాయం. ✆ 72073 95894.

WANTED

కొత్తగా ప్రవేశపెట్టిన వాటర్ ప్యూరిఫైర్ ఎల్రిక్ లేప్- ఎయిర్ ప్యూరిఫైర్ సేల్ చేయుటకు అర్హత- కంప్యూటర్ నాలెడ్జి కలిగిన ఏజెంట్స్ కావలెను. ✆ 9866088374, 9505378005.

FOR SALE

Patanjali Shop for sale with well established Infrastructure and Stock opp to Collector Office, Vizianagaram. Ph: 7382054630.

విజయనగరంజిల్లా పూసపాటిరేగ మండలంలోగల కేబుల్ నెట్‌వర్క్ అమ్మకమునకు కలదు. వివరములకు సంప్ర॥ 9989263212, 9989262443.

విజయనగరం టౌన్‌లో మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న Slimmers & Beauty పార్లర్ ఫ్రాంచైజ్ అమ్మకానికి కలదు. Perfect Point. Cell No: 9490749914, 08922-220068.

WEBSITES

WEBSITE @ 449/- only unlimited Space Static & Dynamic Websites Online Payment, Bulk SMS www.webdaada.in ✆ 7989084592.

BUILDING & CONSTRUCTION

Construction & Building Estimation, Land scaping, Development, Planning. Engg Consultancy. Cont: 7993520686.

BOREWELLS

స్వాతి బోర్‌వెల్స్: 4 1/2, 6 1/2 బోర్లు వేయబడును. వివరాలకు సంప్రదించండి. ఎత్తుబ్రిడ్జి డౌన్, ఇందిరనగర్, వైజాగ్ రోడ్, విజయనగరం. సెల్: 9949326510, 7382023617.

EDUCATION

Job Oriented Courses in Fashion Design, Interior Design, Photography, Hair & Beauty. Limited Seats only. ✆ 9533795795 / 9505427061.

Direct One sitting Intermediate & 10th class (Govt exams) Vizag. Last Date : 31-8-2017 ✆ 7032836573.

HEALTH CARE













HOME NEEDS

PEST CONTROL

Raghu Pest Control Works. Pest Solution Company. Con: 9490662209, 8688000888.

PERSONAL CLASSIFIEDS

చందమామ ప్లేహోమ్ - డేకేర్ సెంటర్ గురజాడ అప్పారావురోడ్, విజయనగరం. Con: 7732052311, 7675935768.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఉచితం లక్కీస్టోన్ - పేరులో స్పెల్లింగ్ కరెక్షన్, సరిచేసిన పేరు DTP ప్రింట్, 19 అదృష్టఅంశాలతో సక్సెస్ సాధించగలరు. ఫీజు: 500. పోస్ట్‌మ్యాన్‌కు చెల్లించి తీసుకోండి. ✆ 9700938014

OLD AGE HOME

శ్రీనివాస ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9603323355/ 9951803355.

రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9553731122 / 9640751122.

REAL ESTATE

VZM RTC కాంప్లెక్స్‌కి 3KMలో ఇళ్ళ స్థలములు మరియు 2 BHK Flats అమ్మకమునకు కలవు. Cont: 9703859961

Vizagలో ఇళ్ళు/ స్థలాలు/ షాపులు కొనాలన్నా/ అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా/ తీసుకోవాలన్నా, కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియల్ వర్క్స్ కొరకు సంప్ర॥ @ Sunil ✆ 9676756777.

హయత్‌నగర్ మం॥లో &వనస్థలిపురం నందు ప్లాట్లు కొనబడును. శ్రీదేవిక రియల్‌ఎస్టేట్స్, కుంట్లూరుto నాగోల్‌రోడ్, హయత్‌నగర్. తంగిరాల చంటి.✆ 9393568043, 9951879117.

FLAT FOR SALE

VZM Luxury 2BHK & Commercial Space for Sale Ready to Occupy. SBH Bank backside, VUDA Colony, VZM. ✆ 9059686336 / 9849460379.

Commercial Shops for urgent sale 1st & 2nd Floor each 1600 Sft at PW Market Gantastambam Vizianagaram. ✆ 8341269391.

2 & 3BHK Flats (incl. Lift, Gen, Carpark) For Sale At Naidu Colony, Thota Palem Contact: 7989489263, 9491602830.

Pradeepnagar 2BHK 800, 900 SFt Kamma Veedhi 3BHK 1500 SFt ready to occupy near Kota 950 SFt (New) 9348511777/ 9390955999.

FLAT NO: 503, 2 BHK For Sale. With Car Parking, Hanuman Towers. ICE Factory Junction. Ring Road. Vizianagaram. Con: 9346194404, 9440340979.

2 BHK Luxury Apartments ready to occupy 3, 4, 5 floors Car Parking 4 Lifts, 2 Generators, 103 Intercom Phones, 34 CC TVS at Pradeep Nagar, VZM. 9493707594.

2 BHK E/F 1030 Sft లిఫ్ట్, జనరేటర్, 80 Ft. కార్ పార్కింగ్, ఉడా అప్రూవ్డ్, పేరిశాస్త్రి స్కూల్ దగ్గర, గుంటూరువారి వీధి, విజయనగరం. నో బ్రోకర్స్. ✆ 9490035575.

VZMటౌన్ రామనారాయణ టెంపుల్ కోరుకొండ దరి ఆదిత్యవర్ధన్ ఎన్‌క్లేవ్ in KVR ఎస్టేట్స్‌లో 2 B/R ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. (Lift, Bank Loan). Cont: 8331927229, 9989555828.

VZM పాల్‌నగర్‌లో Flat- 11 L, R&B దగ్గర 13 Sft 25 L, ప్రదీప్‌నగర్‌లో 1050 Sft 25L, RK Township Flat 18 L. Contact: 9553255677, 9032478463.

2 BHK & 3 BHK పూజ గది 900, 1100 Sft N/F నరసింహనగర్, తోటపాలెం, విజయనగరం. ప్లాట్లు అమ్మకమునకు కలవు. 8341740897.

HOUSE FOR SALE

Independent House MIG-193, APHB Colony, Phase-2, Babametta, 272 Sq.Yd for Sale Pl Contact: Sai Kumar: 7780540847, Krishna: 9494978115.

House for Sale. 85 Sq. South facing, well comfortable House. Jagadamba Nagar, Pulbagh. Rate 25/- Lakhs. Cont: 8309491588, 7386159445.

3 B/R డూప్లెక్స్ ఇల్లు కార్ పార్కింగ్‌తో అమ్మకంనకు కలదు. & ఇండ్ల స్థలాలు అమ్మకంనకు కలవు. దేశపాత్రునిపాలెం, కొత్తవలస మరడలం. ✆ 91543 43543, 98661 77526.

VZM కొండకరకం గ్రామంలో R.K. Valleyలో Plot No: 229 ఫర్నిచర్‌తో అమ్మకమునకు కలదు. Cont: 7660811794, 9550214427.

చీపురుపల్లి 421 గజాలలో 2 అంతస్తుల ఇల్లు అన్ని సదుపాయాలతో అమ్మకంనకు కలదు. Contact: 9885865234, 9505240861.

LAND FOR SALE

Agricultural Land 240/120/or 30 Acres for Sale. 24KM from Gudur, Chennai Highway, Nellore Dist. Clear Title Canal Irrigation. Now Excellent Location. No Labour Problem Good Value For Investment. 9948042212.

శ్రీకాకుళంనకు అతిసమీపంలో శ్రీకూర్మంకు 1 KM దరి తారురోడ్డు దగ్గర 3 1/2 ఎకరాల మామిడి, జీడి మామిడి & రేకు చెట్లు గల కమర్షియల్ మెట్టు భూమి అమ్మకమునకు కలదు. సం॥ సెల్: 9490132341.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

విజయనగరం-బొబ్బిలి హైవేకి 1.5KM దూరంలో 6 ఎకరముల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. Ph: 9705551252, 9502471601.

VZMటౌన్‌కి 16 KM దూరంలో నెల్లిమర్ల పాఠశాల గ్రామం దగ్గర ఎ॥ 2.35 సెంట్లు భూమి తారురోడ్డు ఆనుకొని అమ్మకానికి కలదు. Cont: 9440106688.

PLOT FOR SALE

Bheemili, VUDA Approved 267 Sq.Yds S/F For Sale. Plot Is Just 1KM From NH16. Bank Loan Available. Cont: 9581031316, 9581031319.

New Poorna Theatre, Vizianagaram. 418 Sq.Yds. Backside of Canara Bank, Kantubhukta Street. 9493120151 / 9951972792.

OAKVALLY Villa Plots 120, 200Sq.Yards Available @ Oakridge School Compond, Vizag. Vijay Raju Ph: 9849024444

NE Plot No.100 Vuda Layout 200 Sq.Yds In Posh Svn Layout Ring Road Vizianagram 30 x 60 @20000 Sq.Yd.✆ 9948438442

VUDA Approved Plot 333 Sqyds VZM-SKLM Y Junction Sarovar Venture for immediate Registration @ 7,500 ✆ 9347207470.

విజయనగరంలో స్థలం కొనుక్కోవాలనే కుతూహలంగల కస్టమర్ దేవుళ్లకు & స్థలాలపై పెట్టుబడి పెట్టాలనుకునే పెట్టుబడిదారులకు సువర్ణావకాశం. మా రాబోవు 100ఎ॥ వెంచర్ (ఉడా) డెంకాడ ఊర్లో ప్రారంభిస్తున్నాము. సరసమైన ధరలకు మీకు అందించుటకు సిద్ధం. వెంటనే మీ ప్లాటు బుక్ చేసుకోండి. బుకింగ్‌పై ఏమీ కట్టక్కర్లేదు, ఫోన్‌లో కన్‌ఫర్మ్ చేసి Open అయిన తరువాత రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. సంప్ర॥ 9346055524.

విజయనగరం, కలెక్టర్ ఆఫీసుకు అతి దగ్గరలో JNTU వద్ద LP నెం. కలిగిన సప్తగిరి DTCP లేఅవుట్ నందు Plot నెం. 251 & 255 S/F సైట్స్ అమ్మకం. 8897897477, 8790142450.

VUDA అనుమతితో LIG, MIG, HIG ఇళ్ల స్థలాలు ఆనందపురం దగ్గర NH-5 ఆనుకొని అమ్మకం. వెంటనే ఇళ్లు కట్టుకొనవచ్చును. ✆ 9160249009, 8897206985.

స్థిరాస్థి సిద్ధిరస్తు... వైజాగ్ to విజయనగరం గేటెడ్ కమ్యూనిటీ with L.P. నెం./ బ్యాంక్ లోన్ ఇండ్ల స్థలములు LIG, MIG, HIG & విల్లాస్. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఈ వారం మాత్రమే. ✆ 8978445498.

VZM పెద్దతాటివాడ గవర్నమెంట్ హైస్కూలు దగ్గర 444 గజాలు S/F, N/F. పైడి భీమవరం క్రిష్ణానగర్ లేఅవుట్‌లో 400 గజాలు అమ్మకం. Ph: 7702319585.

విజయనగరం గంటస్థంభంకు 3 కి॥మీ॥ సమీపంలో ఉడా అప్రూవ్ Plots అతి తక్కువ ధరలకే అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకు లోన్ కలదు. సంప్రదించండి: 09666622012.

స్మార్ట్‌సిటీ విశాఖలో బొద్దాంనందు టేకు మొక్కలతో కూడిన స్థలాలు అమ్మబడును. ఫ్రీ మెయింటెన్స్ స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 90639 41668.

(మిగతా 13వ పేజీలో)

క్రీడలు సమైక్యతాభావం పెంపొందిస్తాయి

జడ్పీ అధ్యక్షురాలు స్వాతిరాణి



గౌరవ వందనం స్వీకరిస్తున్న జడ్పీ అధ్యక్షురాలు స్వాతిరాణి

కిల్తంపాలెం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: క్రీడలు జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందిస్తాయని జిల్లాపరిషత్తు అధ్యక్షురాలు శోభా స్వాతిరాణి అన్నారు. కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో ప్రాంతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలను ఆమె శనివారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ పోటీలకు కేరళ, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు, పాండిచ్చేరి నుంచి మొత్తం 450 మంది నవోదయ విద్యార్థులు హాజరయ్యారు. ముందుగా గౌరవ వందనం స్వీకరించిన స్వాతి రాణి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలాధ్యక్షులు రెడ్డి వెంకన్న క్రీడా పతాకాన్ని ఎగురవేశారు. జ్యోతి ప్రజ్వలనతో పోటీలను స్వాతిరాణి ప్రారంభించారు. అనంతరం నిర్వహించన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కిల్తంపాలెం నవోదయలో ప్రాంతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జిల్లాకే గర్వకారణమన్నారు. నవోదయ ప్రధానాచార్యులు అంజయ్య మాట్లాడుతూ రజతోత్సవం జరుపుకున్న ఈ విద్యాలయంలో 28వ ప్రాంతీయ హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించే అవకాశం రావడం ఆనందంగా భావిస్తున్నట్లు చెప్పారు. శ్రీకాకుళం నవోదయ విద్యాలయం ప్రధానాచార్యులు, జడ్పీటీసీ సభ్యురాలు సుకురు రామలక్ష్మి, తలారీ సర్పంచి రెడ్డి భవాని, మార్కెటింగు సొసైటీ ఉపాధ్యక్షురాలు సావిత్రమ్మ, సాంబరాజు, చిన్నంనాయుడు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కుమరాం(జామి), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్ పోటీలకు కుమరాం కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రత్యేకాధికారిణి బి.ఉమ శనివారం తెలిపారు. హ్యాండ్‌బాల్‌కు సంబంధించి అండర్-17 విభాగంలో పదోతరగతి చదువుతున్న బి.హారిక, బి.యామిని ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో బి.దేవి(7వ తరగతి) స్టాండ్‌బైగా ఎంపికైంది. సి.హెచ్. భార్గవి(7వ తరగతి) అండర్-14 విభాగంలో ఫుట్‌బాల్‌కు ఎంపికైంది. వీరిని ఆ పాఠశాల ప్రత్యేకాధికారిణి, బి.ఉమ, వ్యాయామ ఉపాధ్యాయిని పి.భవాని అభినందించారు.

క్రికెట్‌కు...

కంటకాపల్లి(కొత్తవలస), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ పోటీలకు కంటకాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుకున్న పి.చంటి జిల్లా జట్టు తరఫున ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయులు వల్లూరు అరుణకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు జీవీఎస్ వర్మ, పాఠశాల ఉపాధ్యాయుల కార్యదర్శి వై.ఎరకయ్య శనివారం విలేకరులకు తెలిపారు. ఈ నెల 23న విజయనగరంలోని ఎం.ఆర్. కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో జిల్లా జట్టు తరఫున చంటికి అవకాశం లభించిందని వెల్లడించారు. అక్టోబరులో గుంటూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో ఈ విద్యార్థి పాల్గొంటాడని తెలిపారు.

తైక్వాండోకు..

కొత్తవలస, న్యూస్‌టుడే: డీఎస్‌ఏ ఆధ్వర్యంలో ఆదివారం విజయనగరంలో సబ్ జూనియర్స్ విభాగంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి తైక్వాండో పోటీలకు కొత్తవలసలోని లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల నుంచి తొమ్మిది మంది విద్యార్థులు ఎంపికైనట్లు శిక్షకులు ములపర్తి ప్రకాష్ శనివారం విలేకరులకు తెలిపారు. ఎంపికైన వారిలో బి.వర్ధన్, జి. మోహన్‌కుమార్, వి.ఆకాష్, బి.భాగ్యశ్రీ, ఎం.వర్ష, పి.జ్యోష్న, కె. హేమంత్, జె.గౌతమి, ఎ.తులసి ఉన్నట్లు వివరించారు. వీరిని ప్రిన్సిపల్ ఎం.వి.ఎస్.వాణిదేవి అభినందించారు.

ఉత్సాహంగా స్కూల్‌గేమ్స్

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో ఫెన్సింగ్, ఖోఖో, హాకీ ఎంపికలు ఎంఆర్ స్టేడియంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. అండర్-14, 17 విభాగాల్లో ఫెన్సింగ్, హాకీ, అండర్-14 ఖోఖో విభాగంలో జరిగాయి. అండర్-14, 17 విభాగంలో కొండగుంపాంలో రెజ్లింగ్, కొండవెలగాడలో వెయిట్‌లిఫ్టింగ్ ఎంపికలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో ప్రతిభావంతులుగా నిలిచిన క్రీడాకారులను త్వరలో వివిధ జిల్లాల్లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు కార్యదర్శి కోరాడ వెంకట ప్రభావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎల్‌వీ రమణ, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

28న క్రీడా ఎంపికలు ఇవే: అండర్-14, 17 విభాగంలో యోగా, కబడ్డీ కస్పా పాఠశాలలోను, స్కేటింగ్, తైక్వాండో విజ్జీ మైదానంలో ఎంపికలు ఉంటాయని కార్యదర్శి కోరాడ వెంకట ప్రభావతి తెలిపారు. తగిన ధ్రువీకరణ పత్రాలు పట్టుకొని క్రీడాకారులు హాజరుకావాలన్నారు.



రాష్ట్ర పోటీలకు ఎంపికైన ఖోఖో క్రీడాకారులతో నిర్వాహకులు

భవిత కేంద్రాల సేవల్లో మార్పులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందిస్తున్న శారీరక వ్యాయామ చికిత్సా సేవల్లో కొద్దిగా మార్పు చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. భవిత కేంద్రాల్లో బుద్ధి మాంద్యం పిల్లలకు విద్యాబోధనతో పాటు మానసిక, శారీరక వైకల్యాన్ని నయం చేసేందుకు ఫిజియోథెరిఫీ అందించే వైద్యులకు బదిలీలు చేసింది. గత నాలుగైదేళ్లగా ఒకే చోట పనిచేసిన వీరు ఇక నుంచి కొత్త ప్రాంతాల్లో సేవలు అందించనున్నారు. .



శారీరక అభ్యాసన చికిత్స అందిస్తున్న ఫిజియోథెరిఫిస్టు

ఫిజియోథెరపిస్టులకు బదిలీలు

బదిలీలతో ఎవరెక్కడంటే..

ఫిజియోథెరిఫిస్టు	పని చేసే ప్రాంతాలు
రాజ్‌మోహన్	గజపతినగరం, మెంటాడ, దత్తిరాజురు, పార్వతీపురం
మృదుల	డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం
బాలాజీసంతోష్	రామభద్రపురం, బాడంగి, తెర్లాం
సాయికృష్ణ	సాలూరు, మక్కువ, పాచిపెంట
రామ్ భరద్వాజ్	బలిజిపేట, సీతానగరం, బొబ్బిలి
స్వాతి	నెల్లిమర్ల, గుర్ల, విజయనగరం
హిమబిందు	గరివిడి, చీపురుపల్లి, మెరకముడిదాం
పల్లవి	బొండపల్లి, గంట్యాడ
మల్లిఖార్జున్	కొత్తవలస, ఎల్.కోట, వేపాడ

రాష్ట్రస్థాయిలోనే మార్పు నిర్ణయం

భవిత కేంద్రాల్లో ఫిజియోథెరిఫీ సేవల్లో స్వల్ప మార్పు జరిగింది. ఈ వైద్యుల బదిలీలు రాష్ట్రస్థాయి నిర్ణయం. స్థాన చలనం జరిగిన వారంతా కొత్త ప్రదేశాల్లో సేవలందించేలా చర్యలు తీసుకున్నాం. ఇక నుంచి వీరు వరుసగా మూడు రోజులు సేవలు అందిస్తాం.

-భారతి, సహిత విద్య జిల్లా సమన్వయకర్త

వివరాలిలా...

ఇటీవల వరకు సోమవారం భవిత కేంద్రాల్లోను, బుధ, శుక్రవారాల్లో నాన్ భవిత కేంద్రాల్లో ఫిజియోథెరిఫిస్టుల సేవలు అందుబాటులో ఉండేవి. ఈ విధానాన్ని మార్పు చేస్తూ ఇక నుంచి వరుసగా మూడురోజులు సేవలు అందించేలా చర్యలు తీసుకున్నారు. సోమవారం భవిత, మంగళ, బుధవారాల్లో నాన్ భవిత కేంద్రాల్లో సేవలు అందిస్తారు. జిల్లాలో 34 మండలాల పరిధిలో 12 భవిత, 22నాన్ భవిత కేంద్రాలు నడుస్తున్నాయి. ప్రస్తుతం 9 మంది ఫిజియో థెరిఫిస్టులు సేవలు అందిస్తున్నారు. ఒక్కొక్కరికి మూడు మండలాల బాధ్యతను అప్పగించారు. వీరిలో కొంత మందికి మిగతా మండలాల అదనపు బాధ్యతలు కేటాయించారు. వీరు మిగతా రోజుల్లో అక్కడ సేవలందిస్తారు. ఇటీవల వరకు పార్వతీపరం భవిత కేంద్రంలో సోమవారం ఫిజియోథెరఫీ సేవలు అందేవి. ఇక నుంచి అదనపు బాధ్యతలు నిర్వహించే వైద్యుడు గురువారం అందుబాటులో ఉంటారు.

ఉత్కంఠ భరితంగా...

కిల్తంపాలెం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో శనివారం ప్రారంభమైన హ్యాండ్‌బాల్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎనిమిది క్లస్టర్ల విజేతలు ఈ పోటీలకు హాజరయ్యాయి. అండర్-14 బాలికల విభాగంలో ఉత్తర కర్ణాటక ఎర్నాకులం క్రీడాకారులను 9 పాయింట్ల తేడాతో ఓడించారు. కొప్పల్ బృందం 06-04 తేడాతో హసన్ బృందాన్ని, కాలికట్ జట్టు మెదక్ జట్టును 06-02 తేడాతో, పశ్చిమ గోదావరి జట్టు కర్ణాటక జట్టును 11-06 పాయింట్ల తేడాతో ఓడించారు. అండర్-17 బాలికల విభాగంలో హసన్ జట్టు కాలికట్ జట్టును 11-06 పాయింట్ల తేడాతో ఓడించారు. కొప్పల్ జట్టు కాలికట్ జట్టును 23-16 పాయింట్ల తేడాతో ఓడించారు. అండర్-14 బాలుర విభాగంలో కొప్పల్ జట్టుపై 16-14 పాయింట్ల తేడాతో మెదక్ జట్టు విజయం సాధించింది. ఎర్నాకులం జట్టుపై 07-02 పాయింట్ల తేడాతో హసన్ జట్టు గెలిచింది. అండర్-17 బాలుర విభాగంలో కాలికట్ జట్టుపై మెదక్ జట్టు 8 పాయింట్ల తేడాతో విజయం సాధించినట్లు పర్యవేక్షకులు రాఘవేంద్రరావు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

అప్పన్నపాలెం(కొత్తవలస), న్యూస్‌టుడే: అండర్-14, 17 విభాగాల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్ పోటీలకు కొత్తవలస మండలం అప్పన్నపాలెం పంచాయతీలోని జిందాల్‌నగర్‌లో గల ఓపీ జిందాల్ భారతి పాఠశాల నుంచి 18 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 24న జిల్లా స్కూల్ గేమ్స్ అసోసియేషన్ నిర్వహించిన జిల్లాజట్ల ఎంపికలో ఈ పాఠశాల నుంచి 18 మంది పాల్గొని ఇందులో 15 మంది రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ జి.నాగరాజేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.అప్పలనాయుడు, ఎం.సంధ్యారాణి శనివారం విలేకరులకు తెలిపారు. అండర్-14 ఫుట్‌బాల్ పోటీలకు ఎన్.సాయికిరణ్, సీహెచ్ ధనసాయికిరణ్, ఐ.మణికంఠ, అండర్-17 విభాగంలో పి.జగదీష్, మహమ్మద్ ఫైజాన్ అహ్మద్ ఎంపికైనట్లు వివరించారు. అండర్-14 హ్యాండ్ బాల్ పోటీలకు బాలికల విభాగంలో ఎల్. కుమారి, పి.ఎష్టర్‌జోయ్, ఎం.సత్యవతి, బాలుర విభాగంలో ఎస్.ఉదయ్‌కిరణ్, పి. దీపక్‌కుమార్, ఎల్.భానుకుమార్ ఎంపికయ్యారని తెలిపారు. అండర్-17 బాలుర హ్యాండ్‌బాల్‌కి పి.జగదీష్, కె.దివాకర్, బాలికల విభాగంలో వి.మాధవి, వై.రాజ్యలక్ష్మి ఎంపికైనట్లు చెప్పారు. కర్నూలులో త్వరలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. వీరిని పాఠశాల కార్యదర్శి దినేష్‌శర్మ, హెచ్‌ఆర్ ప్రబంధకులు గోపాలకృష్ణ అభినందించారు.



వ్యాయామ ఉపాధ్యాయులతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

క్రీడాకారులు ఆధార్ కార్డులు తీసుకురావాలి



వివరాలు వెల్లడిస్తున్న హెచ్‌ఎం విమలకుమారి, పీఈటీ గాంధీ

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ కోసం విలువిద్య జిల్లా జట్ల ఎంపిక పోటీలను సోమవారం పార్వతీపురం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించేందుకు ఆ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి ప్రభావతి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని వై.విమలకుమారి, వ్యాయామ ఉపాధ్యాయుడు డీటీ గాంధీ తెలిపారు. అండర్-14, 17 విభాగాలకు బాల బాలిక జట్ల ఎంపికలు ఉంటాయన్నారు. అండర్-14 విభాగంలో ఎనిమిదో తరగతి విద్యార్థులు, అండర్-17లో తొమ్మిది, పదో తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. స్టడీ ధ్రువపత్రం, ఆధార్ కార్డులు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. విల్లు, బాణాలను క్రీడాకారులే తెచ్చుకోవాలన్నారు. ఉదయం 10గంటలకు ఎంపిక పోటీలు ప్రారంభమవుతాయన్నారు. పూర్తి వివరాలకు ఫోను నంబర్లు 9492019145, 9440530997లకు సంప్రదించాలని వారు తెలిపారు.





అందరివాడికి
ఆత్మీయ సత్కారం







సచివాలయం వద్ద జరిగిన సత్కార సభలో వెంకయ్యనాయుడుకి ఆశీర్వచనాలు అందిస్తున్న తితిదే వేదపండితులు



విమానాశ్రయంలో వెంకయ్యనాయుడికి స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రులు అశోక్‌గజపతిరాజు, సుజనా చౌదరి, సభాపతి కోడెల శివప్రసాదరావు

ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత శనివారం తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ముప్పవరపు వెంకయ్యనాయుడికి రాజధాని వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఊరూవాడా ఏకమై.. చిన్నాపెద్దా కలిసి వచ్చి.. కరతాళధ్వనులతో ఆయన రాకను వేడుకగా నిర్వహించారు. దారి పొడవునా.. విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. చేతులలోని జాతీయ పతాకాలను ఊపుతూ జేజేలు పలికారు. వెంకయ్య అందరికీ అభివాదం చేస్తూ గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో కలసి ఓపెన్‌టాప్ వాహనంలో ముందుకు సాగారు.

– ఈనాడు, అమరావతి



గజమాలతో వెంకయ్యకు సత్కారం



గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబులతో ఉపరాష్ట్రపతి వెంకయ్య ముచ్చట్లు



మోదీ మాస్క్‌తో అభిమాని





మార్గ పొడవునా విద్యార్థుల స్వాగత హేల



విమానాశ్రయం నుంచి ప్రదర్శనగా వెళుతున్న వెంకయ్య





గన్నవరం నుంచి విజయవాడ వరకు జాతీయపతాక రెపరెపలు



తప్పెట గుళ్ల కళాకారుల ఉత్సాహం



ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం..

ఉప రాష్ట్రపతి ర్యాలీ గన్నవారం విమానాశ్రయం నుంచి ప్రారంభమైంది. పాఠశాల విద్యార్థులు ఉదయం 8గంటలకే రహదారుల పైకి చేరుకున్నారు. క్రమ శిక్షణతో మెలిగి.. రహదారికి పక్కగా వరుసగా నిలబడ్డారు. విమానాశ్రయం వీఐపీ ద్వారం వద్ద నుంచి ప్రారంభించి.. స్వాగత ఏర్పాట్లు అట్టహాసంగా చేశారు. వందలాది కళాకారులు నృత్యాలు, విచిత్ర వేషధారణలు, విన్యాసాలు, ప్రదర్శనలతో ఉపరాష్ట్రపతిని ఆహ్వానించారు. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కళాకారులు పగటి వేషాలు, జానపద, గరగ నృత్యాలు, పులివేషాలు, గిరిజన కొమ్ము నృత్యాలు, తప్పెటగుళ్లు, డ్రాగన్లతో ప్రదర్శనలను దారి పొడుగునా ఏర్పాటు చేశారు. గ్రామీణ డప్పు వాయిద్య కళాకారులు, కోలాట కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గన్నవరం విమానాశ్రయం వద్ద ప్రారంభంలో సెయింట్ జాన్స్ విద్యార్థులు తమ బ్యాండ్‌తో ఆకట్టుకున్నారు. బందరు రోడ్డులో సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినులు తమ బ్యాండ్‌తో అదరగొట్టారు. ఇలాగే దారిలో విద్యార్థులు ఎక్కడికక్కడ ఉత్సాహంగా స్వాగత వేడుకల్లో పాల్గొన్నారు.

దారి పొడవునా జేజేలు

గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రారంభమైన ర్యాలీ నెమ్మదిగా.. సాగుతూ ముందుకెళ్లింది. 23 కిలో మీటర్ల మేర విద్యార్థులు, ప్రజలు, నాయకులు ఉండడంతో అందరినీ పలకరిస్తూ.. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓపెన్‌టాప్ వాహనంలో ముందుకుసాగారు. దీంతో విమానాశ్రయం వద్ద ఉదయం 9.20 నిమిషాలకు ప్రారంభమైన ర్యాలీ.. విజయవాడ ప్రకాశం బ్యారేజీ సమీపంలో ఉన్న శనీశ్వరాలయం వద్దకు చేరుకునే సరికి రెండు గంటలకు పైగా సమయం పట్టింది. జాతీయ రహదారి మీదుగా సాగిన ర్యాలీ రామవరప్పాడు చౌరస్తా, ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం, రమేష్ ఆసుపత్రి మీదుగా బెంజిసర్కిల్‌కు చేరుకుంది. అక్కడి నుంచి బందరు రోడ్డులోనికి ప్రవేశించి.. ఇందిరాగాంధీ స్టేడియం, స్వరాజ్యమైదానం, పోలీస్ కంట్రోల్‌రూం ముందున్న పైవంతెన మీదుగా.. మున్సిపల్ కార్పొరేషన్ ముందునుంచి సాగింది. బెంజిసర్కిల్ వద్ద భారీగా సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కత్తి, కర్రసాముతో పాటూ అన్ని రకాల కళాకారులు తమ ప్రదర్శనలతో స్వాగతం పలికారు. మధ్యలో అక్కడక్కడా వాహనాన్ని ఆపి.. స్థానిక నాయకులు వెంకయ్యనాయుడిని సత్కరించారు. ప్రకాశం బ్యారేజీ వద్ద తెదేపా, భాజపా నాయకులు స్వాగతం పలికారు. అక్కడితో.. ఓపెన్‌టాప్ స్వాగత ర్యాలీ ముగిసింది. అనంతరం వెలగపూడి సచివాలయం చేరుకున్న వెంకయ్యకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పౌర సన్మానం చేశారు. కార్యక్రమంలో గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న గిరిజన నృత్యం



ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచిన గిరిజన యువతులు



మత్స్యకారుల వేషధారణలో విద్యార్థులు



బేతాళ నృత్యాల సందడి



బ్యాండ్ బాజారే



ప్రతిభ

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

వృక్షశాస్త్రం

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజెల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్కల స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ- I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమామహేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.
★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మెటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్ష శాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

Q&A Award, Reward మధ్య తేడా..?



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja staked Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was to be punished.
3) He is liable to be punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted to be a patriot.
2) You have to develop proper instructions to be given to it.
3) They are to be get the same place.
4) Two chlorine atoms has to be an s-p bond.
5) To be or not to be is the problem.
6) Do you like to be let alone?



7) Cause to be done.
8) Right to be elected and hold office.
9) If the United Nations is to be a universal organisation in the true sense.
10) Who are accepted to be a legal personality.
11) The proposition seems to be unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer
- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and also the difference between Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేక పోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are awards. Rewards are things given to people for their particular achievements.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja

Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) While her sister was singing, she was dancing.

Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.

పిల్లల్ని బడిలో చేర్పించే బాధ్యత తల్లిదండ్రులదే

డికెపర్తి(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: బడిఈడు పిల్లలందరిని పాఠశాలలో చేర్పించి చదువు కొనేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని విజయనగరం జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎ.గిరిధర్ అన్నారు. సుప్రీమ్‌కోర్టు ఆదేశాల మేరకు శనివారం గంట్యాడ మండలంలోని డికెపర్తి, బీమవరం గిరిజన గ్రామాల్లో జిల్లాకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయమూర్తులు, న్యాయ కళాశాల విద్యార్థులు పర్యాటించారు. ముందుగా గ్రామాల్లో పరిస్థితులను గుర్తించారు. అనంతరం గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని తక్షణమే పరిష్కరించాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి గిరిధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో నడవాలని సూచించారు. ప్రభుత్వపరంగా సంక్షేమ ఫలాలు సక్రమంగా అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆ గ్రామాల్లో మండల పరిషత్ పాఠశాలలతో పాటు మండలంలోని ఆదర్శ పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కోట జూనియర్ సివిల్‌జడ్జి విజయగౌతిమ్, జిల్లా ఫ్యామిలీ కోర్టు జడ్జి భీమారావు, లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి శ్రీధర్, తహసీల్దార్ నీలకంఠరావు, ఎస్ఐ నారాయణరావు, గ్రామ సర్పంచి పల్లి తిరుపతి, అధికారులు, లా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



డికె.పర్తిలో గిరిజనుల సమస్యలను వింటున్న జిల్లాకోర్టు న్యాయమూర్తి ఎ.గిరిధర్

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈషు).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: కాలాంతకులు (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: అపురూపచిత్రాలు: నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) – ప్రాన్స్ తెంపుర & యెకిసాబ్స్ చికెన్ నూడుల్స్, ఉ.9.30: గోరుముద్దలు – టమాటో కోకోనట్ సూప్, ఉ.11.00: బాబాయ్ హోటల్ – వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, ఉ.11.30: సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ & అవకాడొ చపాతీ రోల్, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: అతిథి - ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా చెఫ్ - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – సఫేద్ చికెన్, మ.3.30: మా ఊరి రుచులు – బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, సా.5.00: స్నాక్స్ – బ్రెడ్ దహీ వడ, రా.7.00: మమ్మీస్ కిచెన్ – జొన్న దోస, రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) – మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – అవకాడొ క్రేప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: అమ్మాయిలకే అందలం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: ప్రసన్న గణపతి సిదూ దేవాలయం, ఓమాహా, అమెరికా, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: విరాట్ కోహ్లి, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: అమ్మాయిలకే అందలం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: విరాట్ కోహ్లి, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: అఆ, మధ్యాహ్నం: 12-00 ఈవెంట్ – అప్సరా అవార్డ్స్ రిపీట్, 03-00 సినిమా: శ్రీమంతుడు, సాయంత్రం: 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్-2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/o సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్తా మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని: **ఉదయం:** 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

HBO: ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, మధ్యాహ్నం:01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, సాయంత్రం: 05-08 సూసైడ్ స్క్వాడ్, రాత్రి: 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

స్టార్ మూవీస్: ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్, **మధ్యాహ్నం:** 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, **సాయంత్రం:**04-50 టామ్ యమ్ గూంగ్ 2, **రాత్రి:**07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

WB: ఉదయం: 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, **మధ్యాహ్నం:** 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, **సాయంత్రం:** 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్‌ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

జీ సినిమా: ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, **మధ్యాహ్నం:** 02-31 వివాహ్, **సాయంత్రం:** 06-04 ధమాల్, **రాత్రి:** 09-00 ఫిర్ హేరా ఫేరీ.

పాడి పశువుల్లో ఈసుడు రోగం-నివారణ

బ్రూసెల్లోసిస్ వ్యాధినే ఈసుడు రోగం లేక అకాల ప్రసవం అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధి పశువుల నుండి మనుషులకు కూడా వ్యాప్తి చెందే సాంక్రమిక వ్యాధి. 'బ్రూసెల్లా' అను బాక్టీరియా తక్కువ వాతావరణ ఉష్ణోగ్రత మరియు అపరిశుభ్రమైన పరిస్థితులలో వృద్ధి చెంది ఈ బ్రూసెల్లోసిస్ వ్యాధిని కలిగిస్తుంది. ఈ వ్యాధి పాడి పశువులు, గొర్రెలు, మేకలు పందులలో కూడా సంక్రమించడం ద్వారా పాడి పరిశ్రమ, మాంస పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతున్నాయి. మనుషులకు సంబంధించినంత వరకు బ్రూసిల్లోసిస్ వ్యాధి ముఖ్యంగా జంతువులతో వృత్తిపరమైన సంబంధాలు కలిగిన పశువైద్యులు, పశువైద్య సిబ్బంది, జీవాల పెంపకందార్లు, పాడి రైతులు, మాంస పరీక్ష చేసేవారికి, పాలు మరియు మాంస పరిశ్రమలలో పని చేసే కార్మికులకు సంక్రమించే అవకాశం ఉంది. కనుక బ్రూసెల్లోసిస్ వ్యాధి పట్ల తగిన అవగాహన కలిగి నివారణ చర్యలు పాటించాల్సిన అవసరం ఉంది.



వ్యాధి వ్యాప్తి చెందే విధానం: వ్యాధిగ్రస్తమైన పశువుల గర్భకోశం నుండి స్రవించే ద్రవాలు, చీము ద్వారా బాక్టీరియా ఇతర పశువులకు, మనుషులకు వ్యాప్తి చెందుతుంది. బ్యాక్టీరియాతో కలుషితమైన మేత మేయడం, నీరు త్రాగడం వలన, వ్యాధిగ్రస్తమైన మగ పశువు వీర్యాన్ని గర్భధారణకు వినియోగించటం వలన కూడా పశువులు వ్యాధిగ్రస్తమవుతాయి. ఇలా వ్యాధిగ్రస్తమైన పశువుల పాలు, వెన్న, మాంసం ఉత్పత్తుల వినియోగం వలన మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధి బారిన పడతారు.

వ్యాధి లక్షణాలు: చూడి పశువులు 5-9 నెలల చూడి దశల్లో ఈసుకు పోవడం జరుగుతుంది. మాయ వేయకపోవడం, గర్భాశయ సంభంధమైన వ్యాధులు కలగడం జరుగుతుంది. పశువు ఈసుకు పోయిన తర్వాత 10-13 రోజుల వరకు మానం నుండి దుర్వాసనతో కూడిన మట్టు (చిక్కటి ద్రవం) పడుతుంటుంది. పశువులు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో బాధపడతాయి. కీళ్ళవాపులు, నొప్పులు, మగ పశువుల్లో వృషణాల వాపు, వంధ్యత్వానికి గురి కావడం జరుగుతుంది.

★ మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురైనప్పుడు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో పాటు కీళ్ళ వాపులు, నొప్పులతో బాధపడతారు. రాత్రివేళ చెమటలు పట్టడం, దగ్గు, శ్వాస కష్టమవడం గమనించవచ్చు. పురుషులలో వృషణాల వాపు, వంధ్యత్వం సంక్రమించే అవకాశం ఉంది. వ్యాధిగ్రస్త స్త్రీలలో గర్భస్రావం జరుగుతుంది.

నివారణ చర్యలు: 4 నుండి 8 నెలల వయస్సు గల గేదె దూడలన్నింటికీ 'బ్రూసెల్లా' వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. పశువుల పాకలను ముఖ్యంగా చూడి పశువుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వ్యాధిగ్రస్త పశువును గుర్తించిన వెంటనే మంద నుండి వేరు చేసి పశువైద్యుని సంప్రదించి చికిత్స చేయించాలి. వ్యాధి నయం కాక కోలుకోని పశువులను శాశ్వతంగా మంద నుండి తొలగించాలి. పశువు ఈసుకుని పోయినప్పుడు దాని పిండాన్ని కాల్చివేయాలి. బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురి కాకుండా మనుషులకు టీకాలు లేవు. కనుక పశువులలో వ్యాధినివారణ తోనే మనుషులలో వ్యాధిని అరికట్టవచ్చు.

– **కె.బాలబ్రహ్మం,** పశువైద్యులు, చిట్టేడు, నెల్లూరు జిల్లా.

వరి పంటకు జీవన ఎరువులు

జీవన ఎరువులు అనగా భూమిలో సూక్ష్మజీవుల పెరుగుదలకు ఉపయోగపడే హార్మోన్లను సమకూర్చే సూక్ష్మజీవుల సముదాయం. వీటి వాడకం ద్వారా నేలలో సూక్ష్మజీవుల స్థాయి పెంచుకొని, ఎరువులపై ఖర్చు తగ్గించుకోవచ్చు.

నత్రజనిని స్థిరీకరించే జీవన ఎరువు అజోస్పైరిల్లమ్: ఈ మధ్యకాలంలో దీని ప్రాముఖ్యత అధికంగా గుర్తించటం జరిగింది. ఈ బాక్టీరియా మొక్క వేర్ల చుట్టూ పెరుగుతూ అవకాశమున్న చోట మొక్కల వేళ్ల లోనికి చొరబడి జీవించటం వలన స్థిరీకరించబడిన నత్రజని మొక్కకు నేరుగా అందుతుంది.

★ 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్‌ను 80-100 కిలోల సేంద్రియ ఎరువుతో కలిపి ఒక ఎకరం పొలంలో విత్తనం క్రింద పడేలా వేసుకోవాలి. నాట్లు వేసే సమయంలో 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్ కలిపిన ద్రావణంలో వరి నారును ముంచి నాటుకోవచ్చు. ఎకరాకు 250 నుండి 500 మి.లీ. ద్రవ రూప జీవన ఎరువును 10 కిలోల పశువుల ఎరువుతో కలిపి దమ్ము సమయంలో పొలంలో వేసుకోవాలి.

– **కిల్లి లక్ష్మణ్,** ఏరువాక కేంద్రం, విజయనగరం

EENADU THE WAY CLASSIFIEDS

విజయనగరంలో ఉడా గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండివిడ్యువల్ మరియు డూప్లెక్స్ ఇల్లు అమ్మకమునకు కలదు. 2 BHK Starts From 18.99 Lakh 90, 167, 200 ఖాళీస్థలం కలవు. Cont: 9704106467, 9542653111.


VZM to VSP హైవే ఆనుకొని బెటాలియన్ దగ్గర ఉడా అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని సదుపాయాలతో ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, ఇండివిడ్యువల్ హౌసెస్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం : 9652305133.

VZM Dt. భోగాపురం హైవేకి 1 1/2 KM దూరంలో సవరవిల్లి పంచాయతీలో 200 గII ఖాళీ స్థలం W/Fతో అమ్మకానికి కలదు. Cell: 9989489060.

విజయనగరంనందు పద్మావతిలో 218 Sq.yards స్థలం అమ్మకమునకు కలదు. Rs. 13500/- per Sq.yard. Con: 8886336699.

VZM గొట్లాం కస్తూరినగర్‌లో చ॥గ॥ 5000/- రూ॥ సరోజనగర్‌లో చ॥గ॥ 1500/- రూ॥, రింగ్ రోడ్ ఐస్ ఫ్యాక్టరీ దగ్గర 265 చ॥గ॥ 70 L. సం॥ 9553255677, 9032478463.

VZM 'Y' జం॥ సౌజన్య రియల్‌ఎస్టేట్‌లో Plot No: 24, 200 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9491274474.



అనకాపల్లి మెయిన్‌రోడ్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ 3000 అడుగులు మొదటి ఫ్లోర్ 3000 అడుగులు రెండవ ఫ్లోర్ 3000 అడుగులు ఈ 3 ఫ్లోర్లు మొత్తంగాగాని విడిగాగాని అద్దెకి ఇవ్వబడును. Ph: 9848186835, 9848160667, 9885385995.

విజయనగరం, కంటోన్మెంట్, సెయింట్ జోసెఫ్ స్కూల్ వెనుక 2 BHK ఇండివిడ్యువల్ హౌస్, గ్రౌండ్ ఫ్లోర్, మునిసిపల్ కొళాయి, కార్ పార్కింగ్‌తో సహా అద్దెకు కలదు. అద్దె: 6500/- Con: 9492520459.

COMMERCIAL

విజయనగరంలో పాల్‌నగర్ మెయిన్ రోడ్డు, బ్యాంకు, షాపు, ఈ సేవా, ఎనీ కమర్షియల్‌కు అద్దెకి ఇవ్వబడును. Cont: 8008136370.



Wanted Marketing Officer's Executives having Exp in Automobile & Spares Place @ VZM Dist. ✆ 86880 28261, 90595 36393.

Wanted Accountant with 2 Years Experience to Work in Vizianagaram. Contact: ✆ 98855 52642.

Wanted Lecturers (Full/ Part time) Psychology for DEd. Physics for BSc. Omsaicom College, Ananthavaram Rd, Maddi(V), Padmanabham, Vizag dt, 9000609711, email: gvsr1234@gmail.com

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

Candidates who are having minimum 3 years experience & interested to work for the following positions can attend on 24th & 26th Aug' 2017. Accountant (Male), Computer Operator (Male), Librarian, Primary English, Social & Maths, Pre-Primary Teachers-2, Floor Incharges-3 P.E.T. Cell: 8639914408.

Chalin Microons India Pvt. Ltd, Boddavara Junction. Accountant, Accountant & Tally. Exp. Candidates-4 Nos. Requirement urgently. naveen@chalinmicron.com Ph: 9618781103.

Faculty for Maths, Physical Science, English for competitive exams classes in Madhurawada, Vizag & Vizianagaram. ✆ 7842740477, 9246677911.

Required Any Female Graduate Persons to Work in Auditor Office in VZM. Tally Preferable Cont: 9490869301.

Dentists (Exp, Freshers) required to work at Corporate Dental Hospital with its 11 Branches in Costal Andhra. Salary and free implant course. 8142381021.

Wanted Teachers for Primary English, Maths, Social, Contact Andhra Public School, Narasaraopet, Guntur Dist (A.P) Ph: 81427 77617, 81427 77618.

Wanted Part Time/ Full Time. Accountant (Tally & GST) for a Shop in M.G. Road, VZM. Intrested Cont: 8897955558, 9246613599.

Wanted Faculty: M. Pharma, M.Sc/ B.Sc Age) MA (English) M.Sc (Math) Staff: PD, Civil, Supervisor Contractor: Secutiry Supply Gokul Group of Institutions Pridi, Bobboli. VZM Dist. ✆ 94408 07498/99.

బొమ్మన ఎక్స్‌ప్రెస్ షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు సేల్స్‌మేన్, గర్ల్స్, హెల్పర్స్, సెక్యూరిటీగార్డ్స్ కావలెను. పాతబొమ్మన ఎదురుగా, మేడపైన, M.G.రోడ్, VZM.

విజయవాడలో ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు గార్డ్స్, సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ ఆఫీసర్స్, Ex. సర్వీస్‌మెన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 83743 79642, 88868 26666.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (విశాఖపట్నం)లో ముసలివారికి సేవచేయుటకు (M/F) కావలెను. వయస్సు 20-50 సం॥ భోజనం, వసతి మంచి జీతం ✆ 9951481122/ 9951491122.

బెంగుళూరు, హైదరాబాద్‌లలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్సు కావలెను. అర్హత: 10th పాస్, 8 గంటలు డ్యూటీ. జీతం: 12 నుండి 15 వేలు. సంప్రదించండి. ✆ 98660 99786.

మక్కువలో ప్రముఖముగా ప్రారంభించు కొత్త హోటల్‌లో పనిచేయుటకు అనుభవం గల Cooks and Helpers కావలెను. Contact: 9603778027, 9550937135.

10th P/F, Vizag Star Hotels నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. 6000/- మరియు ఉచిత వసతి, భోజనం. Bio-Dataతో సంప్ర॥ Lakshya Placement, VZM. 9676604005.

10th, ఇంటర్ (P/F) కలిగిన (APEX) REGD Co.లో జాబ్స్ కలవు. వ: 28 సం॥లలోపు, వేతనం 8,500-15000/- ఫీజ్‌లేదు. రూమ్ ఫ్రీ ✆ 94913 22238.

ST, SC, BC నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు, 3 నెలలపాటు ఉచిత భోజనం & హాస్టల్ సదుపాయం కలదు. ఎలక్ట్రికల్, కంప్యూటర్స్, ఇంగ్లీష్‌లో ట్రైనింగ్‌ఇస్తూ జాబ్స్ ఇవ్వబడును. Ph: 7013642382, 9494928364.

గాజువాకలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు PROలు కావలెను. జీతం: 7000 + డైలీ అలవెన్స్, ఏదైనా డిగ్రీ. 9848577745, 9666694545.

మా సంస్థలో (వైజాగ్)లో పనిచేయుటకు (7th) యువతీ, యువకులు కావలెను జీతం + కమీషన్ + TA + రూమ్ ఇవ్వబడును. ఫోన్: 9394111149

హైదరాబాద్‌లో ముసలివారికి, మంచాన ఉన్నవారికి సేవలు చేయుటకు స్త్రీ/పులు కావలెను. భోజనం + వసతి + జీతం. ✆ 91216 39596, 90630 10428.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైద్రాబాద్‌కు సూపర్‌వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC/BCలు కావలెను. భోజనం+వసతి, మంచిజీతం కలదు. వయస్సు: 30-50సం॥, చదువు: 10th-డిగ్రీ. నాగోల్. ✆ 9505124000/ 9505125000.

శ్రీ సౌత్‌ఇండియా ఓల్డేజ్ హోమ్‌లో ముసలివారికి, పేషెంట్‌లకు సేవ చేయుటకు 1 సం॥ అనుభవం, 20-35 సం॥ వయస్సుగల స్త్రీ/పు కావలెను. ఉచిత వసతి + భోజనం, జీతం: 10 వేలు. హుకుంపేట, రాజమండ్రి. ✆ 77308 88377, 99851 25809.

Airtel ప్రీపెయిడ్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. గొట్లాం, అంబటివలస, బొండపల్లి, దేవిపల్లి, అయ్యన్నపేట. Cont: 9908011379, 9000043435.

షిర్డిసాయివృద్ధుల ఆశ్రమము హైద్రాబాద్‌లో పనిచేయుటకు లేడి ఆఫీస్ అసిస్టెంట్స్, లేడి కేర్‌టేకర్స్, నర్సులు, డ్రైవర్స్ ఆయాలు భార్యభర్తలు కావలెను. 9246585901/ 9391036931

శ్రీ లలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్‌కి ఆయాలు, అటెండర్లు, నర్సులు కావలెను. (భోజనం+వసతి) విజయవాడ. ✆ 96032 49933/44.

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్‌లు, & ఫ్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్‌లు కావలెను. ✆ AP:8639000084/ 7993704937/ TS:8142322214/ 53.

పెద్దవారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం + వసతి. ECIL, హైద్రాబాద్ ✆ 9502192727, 9000165899.

లేడివార్డెన్స్ కావలెను. వైజాగ్, MVPలో లేడీస్ హాస్టల్‌లో ఉండిపోవుటకు 30-50 సం॥లోపు వార్డెన్ కావలెను. జీతం: 8000/- ✆ 9246697142.

Honda Amaze కారు నడుపుటకు అనుభవం కలిగిన డ్రైవరు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. (Local వారికి ప్రాధాన్యత కలదు) Cont: 9989489060.

VZMటౌన్‌లో కారు నడుపుటకు అనుభవం కలిగిన డ్రైవరు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Cont: 9100774314, 9490377575.

ప్రముఖ స్వీటుషాపు విశాఖపట్నంలో పనిచేయుటకు సేల్స్ Man's హెల్పర్స్, అసిస్టెంట్ స్వీటు మాష్టర్లు & ఆఫీసుబాయ్స్, క్యాషియర్స్ కావలెను. (పురుషులు మాత్రమే) Ph : 7032521815,

డాక్‌యార్డు, పోర్టు కాంట్రాక్టర్ల వద్ద పనిచేయుటకు డిప్లమో బి.టెక్, ITI, (ఆల్‌బ్రాంచ్) ఫైర్ & సేఫ్టీ, సూపర్‌వైజర్స్, స్టోర్స్ వేర్‌హౌస్,చ కంప్యూటర్ ఆపరే॥ సెక్యూరిటీ, హెల్పర్స్ జీ: 10K- 35K ✆ 88854 94368/ 76808 45674.

కార్పొరేట్ బ్యాంకులలో పనిచేయుటకు 10th to MBA అటెండర్స్, క్లర్క్స్, మెసెంజర్స్, క్యాషియర్స్, PO AM, L1, L2, కంప్యూటర్ ఆపరేటర్స్ సూపర్‌వైజర్స్ జీ: 15,000/- to 40,000/- ✆ 70322 26195/ 70361 39196.

వైజాగ్‌సిటీలో 18 సం॥ దాటిన SC, ST అబ్బాయిలకు అన్ని కేటగిరీలకు అమ్మాయిలకు కంప్యూటర్, టైపు, ఇంగ్లీషు నేర్పి ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. నో ఫీజు. 7702855999.

డిప్లొమొ ఆటోమొబైల్/ ITI డీజిల్ మెకానిక్ చేసిన వర్క్ షాపు సూపర్‌వైజర్‌కు 8 వేలు జీతం, ఆల్ రౌండ్ మెకానిక్స్ అనుభవం ఉన్నవారికి జీతం 8 వేలు మరియు షోరూమ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ అనుభవం ఉన్నవారికి జీతం 8 వేలు దసరా సేల్స్‌కు పవన్‌సాయి TVS, L.T.B.రోడ్, VZM. Ph: 223954 సెల్: 7799337071.

MARKETING / SALES

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Croporate Homeopathy Clinic Best Salary with Accomodation ✆ 9052542325



2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

13 రో॥ రాజస్థాన్ యాత్ర: జైపూర్, అజ్మీర్, పుష్కర్, జోధ్‌పూర్, జైసల్మీర్, బిక్నీర్, అంబాజీ, ఉదయ్‌పూర్, మౌంటఅబు:- రైల్లో యాత్ర తేది 16-11-2017, మనిషి ఒక్కరికి 17499/- Sreeman Travels, VSP. 9949386768, 9963186928.

కావేరి పుష్కరయాత్ర శ్రీరంగపట్న తలకావేరి మరియు శ్రీరంగంలో 3 స్నానములు ఇంకా మైసూర్, మేల్కొటి, తొండనూర్ 6 రోజులు రూ. 5,625/- 18-9-17న రైలులో ప్రారంభం. శ్రీయతిరాజా ట్రావెల్స్. సెల్: 98481 37889.

నవరాత్రులు కాశీలో నిద్రించండి * 16 రో॥ 13/10 నుండి * భువనేశ్వర్ * గయ * ప్రయాగ * అయోధ్య * కాశీ * నైమిశారణ్యం * భువనేశ్వరి ట్రావెల్స్ * 98496 56525/ 81215 56525.

శ్రీలంకయాత్ర * 9 రో॥ * 21 క్లే॥ * 14/12 నుండి * కొలంబో * ట్రింకొమలి * శాంకరీదేవి (శక్తిపీఠం) * జాఫ్నా సీతావనవాసం * భువనేశ్వరి ట్రావెల్స్. ✆ 9849656525 / 8121556525.

కార్తీకమాసం 4 జ్యోతిర్లింగాల యాత్ర * 6/11 నుండి * బైద్యనాథ్ * గయ *కాశీ * ప్రయాగ *అయోధ్య *నైమిశారణ్యం * ఉజ్జయిని * ఓంకార్ * భువనేశ్వరి ట్రావెల్స్. ✆ 98496 56525/ 81215 56525.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

జిల్లాకు అయిదుగురు ఉప తహసీల్దార్లు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాకు అయిదుగురు ఉప తహసీల్దార్లను కేటాయిస్తూ సీసీఎల్‌ఏ (భూపరిపాలనా విభాగం) నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వీరంతా జిల్లాకు రిపోర్ట్ అయి శిక్షణ అనంతరం వీరికి ప్రదేశాలు కేటాయించనున్నారు. రెండేళ్లు శిక్షణ ఉంటుందని కలెక్టరేట్ పరిపాలనాధికారి రమణమూర్తి న్యూస్‌టుడేకు తెలిపారు. జిల్లాలో 92 మంది ఉప తహసీల్దారు పోస్టులున్నాయి. ఇందులో ఏడు ఖాళీలున్నాయి. వీరి నియామకంతో కొంతమేర సమస్య తీరనుంది.

కొమరాడ ఎంపీడీవో సస్పెన్షన్..!

విజయనగరం అర్బన్, కొమరాడ: న్యూస్‌టుడే: కొమరాడ మండల అభివృద్ధి అధికారి విజయలక్ష్మిని సస్పెండ్ చేస్తూ శనివారం కలెక్టర్ వివేక్‌యాదవ్ ఉత్తర్వులు జారీచేశారు. మరుగుదొడ్ల వ్యవహారంలో బాధ్యతారాహిత్యం ఆరోపణపై ఆమెను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ఈ విషయమై జడ్పీ ఇన్‌ఛార్జి కె.అనితను వివరణ కోరేందుకు 'న్యూస్‌టుడే' ప్రయత్నించగా ఆమె అందుబాటులో లేరు.

28న పార్వతీపురంలో కలెక్టర్ వినతుల స్వీకరణ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పార్వతీపురంలో ఈనెల 28న ఐటీడీఏ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని సమాచార పౌర సంబంధాల శాఖ ఓ ప్రకటనలో తెలియజేసింది. అదే రోజు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 9.00-10.00 గంటల మధ్య 08963-220044 నంబరుకు డయల్ చేయాలన్నారు.

జిల్లాలో 73 బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు ఖాళీ

విజయనగరం కోట, న్యూస్‌టుడే: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు శుభవార్త. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలకు సంబంధించి అన్ని శాఖల్లో సుమారు 73 ఖాళీలు ఉన్నాయని సాంఘిక సంక్షేమ అధికారులు గుర్తించారు. మరో రెండు రోజుల్లో ఈ జాబితాను కలెక్టరుకు పంపించనున్నారు. 73 ఖాళీల్లో 24 జూనియర్ సహాయకులు, 49 క్లాస్-4 ఉద్యోగాలు ఉన్నాయి. జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలఖరి నాటికి ఈ ఉద్యోగాల భర్తీ జరుగుతుంది. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం గతంలో ఉత్తర్వులు జారీ చేయడంతో అన్ని శాఖలను సంప్రదించి సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ఖాళీల జాబితా సిద్ధం చేశారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఈ భర్తీతో ఉపశమనం కలుగుతుంది.

జిల్లాలో సరాసరి వర్షపాతం 27.9 మి.మీ.

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో పది మండలాల మినహా అన్ని చోట్ల శుక్రవారం ఉరుములతో కూడిన వర్షం కురిసింది. జిల్లా మొత్తం మీద సరాసరి వర్షపాతం 27.9 మిల్లీమీటర్లగా నమోదైంది. అత్యధికంగా ఎల్.కోట మండలంలో 120.8 మి.మీ, జామి మండలంలో 107.6 మి.మీ, వేపాడ 74.7 మి.మీ, దత్తిరాజేరు 62.1 మి.మీ, కొమరాడ 60.5 మి.మీ, బొండపల్లిలో 59.6, ఎస్.కోట 59.7 మి.మీ, గంట్యాడ 50.3 మి.మీ, గజపతినగరం 50.6 మి.మీ, తెర్లాం మండలంలో 47.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కొత్తవలస, విజయనగరం, డెంకాడ, భోగాపురం, పూసపాటిరేగ నెల్లిమర్ల, బాడంగి, సాలూరు, బొబ్బిలి, బలిజిపేట మండలాల్లో అత్యల్ప వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో 10 నుంచి 40 మి.మీ వర్షపాతం నమోదైంది. ఈ వర్షాలు వరి ఉబాలు జరుపుకొనేందుకు, ఖరీఫ్ పంటలకు ఉపయోగపడనుంది.

మీ సేవాకేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులు : జేసీ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో మీ సేవా కేంద్రాలు ఏర్పాటుకు అర్హత, ఆసక్తి గల యువతీ యువకులు దరఖాస్తులు చేసుకోవాలని సంయుక్త కలెక్టర్ శ్రీకేష్ లఠ్కర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఉమ్మడి సర్వీసు కేంద్రం 2.0 ప్రాజెక్టులో మీసేవ కేంద్రాల్లేని పంచాయతీల్లో పెట్టుకోవాలన్నారు. సదరు పంచాయతీ నివాసి అయి ఉండి, ఇంటర్ ఉత్తీర్ణత, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. జిల్లా యాజమాన్యం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. కేంద్రాలకు అవకాశమున్న వివరాలను విజయనగరం.ఎన్ఐసీ.ఇన్ వెబ్ సైట్‌లో పొందుపర్చినట్లు పేర్కొన్నారు.

పర్యవేక్షణ సక్రమంగా ఉండాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: కళాశాల విద్యార్థుల వసతిగృహాల పర్యవేక్షణలో ఎలాంటి లోపాలు ఉన్నా చర్యలు తీసుకుంటామని సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సునీల్‌రాజ్‌కుమార్ హెచ్చరించారు. శనివారం సాయంత్రం ఆయన విజయనగరం సాంఘిక సంక్షేమ కళాశాల వసతిగృహం-1ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, బాగా చదువుకోవాలని ఆయన కోరారు. సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, ఇటీవల కాలంలో కళాశాల వసతిగృహాల్లో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని ఆయన చెప్పారు. వసతి గృహం పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. హాజరుపట్టికను ఆయన పరిశీలించారు.

సీపీఎస్ ఉద్యోగుల వినూత్న నిరసన

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దుకోరుతూ ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ఉద్యోగుల సంఘ నాయకులు వినాయకునికి వినతిపత్రాలు అందజేశారు. జిల్లాలో విజయనగరంతో పాటు పార్వతీపురం, సాలూరు, బొబ్బిలి, భోగాపురం ప్రాంతాల్లో నాయకులు వినతిపత్రాలు అందజేస్తూ వినూత్నంగా ప్రభుత్వానికి తమ నిరసనను తెలిపారు. జిల్లా కేంద్రంలో సీఎంఆర్ వస్త్ర దుకాణం, తోటపాలెం, న్యూపూర్ణా కూడళ్లలో వినాయకులకు జిల్లా అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కె.లక్ష్మణరావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎస్.అప్పలనాయుడు, కార్యవర్గ సభ్యులు గోవింద్, త్రినాథ్ పాల్గొన్నారు.



విఘ్నేశ్వరునికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎస్ నాయకులు

హాయ్! బుజ్జీ!!



మలేషియా

మలేషియా... మనకు తెలిసిన పేరే... మరి తెలియని ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!

✤ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

✤ పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

✤ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

✤ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

✤ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందిందీ దేశం.

✤ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

✤ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

✤ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.





విదేశం... విశేషం!

దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహాసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్

జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.



✤ ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ✤ ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



✤ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్టు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

✤ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలాలంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

✤ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

✤ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాభాలో ఉంది. అది అలొకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

✤ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

✤ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

ఎందుకు? ఏమిటి? ఎలా?

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- బి. రాజేశ్వర్, పొన్కల్

జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారి పోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.



- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)

మన శక్తి కన్నా చాలా సార్లు సహనం మంచి ఫలితాల్ని ఇస్తుంది
- ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Qualification = యోగ్యత
- నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!

టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!

- పి.వి.రమణకుమార్, చిలకలూరిపేట

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- జి.డి.ఆర్. పట్నాయక్, ఖమ్మం

అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH			
2. FOREHEAD			
3. WORM			

- ఎం.వి.కృష్ణసమీరా, బెంగళూరు

అక్షరాలా బొమ్మ



జవాబులు: చిలిపి ప్రశ్న: మొదటి అక్షరం! అవే పదాలు : 1. నునుపు 2. నుదురు 3. పురుగు

వడిగా అడుగులు అటువైపే...!



ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీస్తున్న డీసీహెచ్ఎస్ ఉషశ్రీ

(మొదటి పేజీ తరువాయి) సేవలందించిన వైద్యనిపుణులు నాగేశ్వరరావు, శేషగిరిరావు రోగులతో మాట్లాడి వారి సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకొన్నారు. వైద్యశాఖ ఉన్నతాధికారులు వచ్చారని తెలుసుకొని ఊతకర్రల సాయంతో రోగులంతా శిబిరానికి తరలి వచ్చారు. అనారోగ్య సమస్యలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులు, చేయించుకున్న వైద్యం, వాడిన మందుల గురించి వైద్యుల దృష్టికి తీసుకొచ్చారు. శిబిరంలో మొత్తం 47 మందికి ఆరోగ్య తనిఖీలు నిర్వహించి, రక్తపూతల సేకరించారు. ఈ సందర్భంగా ప్రయివేటు వైద్యులిచ్చిన రిపోర్టులు, వాడిన మందుల చీటీలను వైద్యనిపుణులు పరిశీలించారు. ఈ గ్రామానికి మలేరియా అధికారి కె.కర్ణ, జిల్లా అధికారులు కమలాకర్ భట్టు, శర్మ, టి.రాధాకృష్ణ, రాజు తదితరులు వచ్చారు. శిబిరంలో రోగుల ఆరోగ్య పరిస్థితులపై డీసీహెచ్ఎస్ ఉషశ్రీ ఆరా తీశారు. వైద్యనిపుణులతో పాటు వైద్యాధికారిణి మాధవితో మాట్లాడి కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో పద్మజ గ్రామస్థులతో మాట్లాడుతూ.. వైద్యఆరోగ్యశాఖపరంగా తీసుకుంటున్న చర్యల గురించి తెలియజేశారు. కలెక్టరు వివేక్‌యాదవ్, పార్వతీపురం ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు సూచనల మేరకు గ్రామంలోని అందరికి వైద్యపరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్సలు అందిస్తామని వివరించారు. మరో వారం రోజుల పాటు వైద్యశిబిరాన్ని కొనసాగించాలని వైద్యులకు సూచించారు. ఇక్కడ వేధిస్తున్న సమస్యపై శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని 'న్యూస్‌టుడే'కు ఆమె తెలిపారు. శనివారం పంచాయతీ అధికారులు గ్రామంలో మురుగుకాలువల్లో బ్లీచింగ్ పొడి చల్లించి, పిచికారి పనులు చేపట్టారు.



సమస్యను తప్పుదోవ పట్టిస్తున్నారు: శ్రీరంగరాజపురంలో తాగునీటి సమస్య వల్ల ఎంతోమంది మంచాన పట్టినా ఇంతవరకు అధికారులు, పాలకులు స్పందించ లేదు. కిడ్నీ, కీళ్ల సమస్యలతో బాధపడుతున్న రోగులు వైద్యఖర్చులతో ఆర్థికంగా చితికిపోయారని, వీరికి కిడ్నీవ్యాధులు లేవంటూ ప్రభుత్వ వైద్యులు ఈ సమస్యను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఉద్దానానికి మించిన రీతిలో ఈ గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితి ఉంది. వీరి దైన్య పరిస్థితిని కలెక్టరు దృష్టికి తీసుకెళతాం. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.

-మర్రాపు సూర్యనారాయణ, సీపీఎం జిల్లా కార్యదర్శి



పనులు చేయడం వల్లనేమో..: ఈ గ్రామ ప్రజలు ఎక్కువసేపు వ్యవసాయ పనులకు, ఇతర పనిపాట్లకు వెళ్తున్నట్టు తెలియజేశారు. వీరు కష్టించి పనుల చేయడం వల్ల కాళ్ల ముడుకుల్లో ఉండే జిగురు తగ్గిపోయే అవకాశం ఉంది. దీనివల ఎముకల్లో పటుత్వం తగ్గి వంకరగా మారే అవకాశం ఉంది. ఏ కారణంలో అనారోగ్యం బారిన పడ్డారనే విషయం తాగునీటి పరీక్షల నివేదిక వచ్చే వరకు చెప్పలేం.

-డాక్టర్ శేషగిరిరావు, ఎముకల వైద్యాధికారి, పార్వతీపురం



అధికంగా మాత్రలు వాడినా..: కీళ్లనొప్పులతో బాధపడే వ్యక్తులు మోతాదుకు మించి మాత్రలు వాడినా ప్రమాదమే. ఎక్కువగా నొప్పి నివారణ మాత్రల వాడకం వల్ల కిడ్నీ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దంతాలు రంగుమారడం, కీళ్లనొప్పులు, కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న రోగులకు రక్తపూతలు తీసి మెడాల్ సంస్థకు పంపించాం. వైద్యపరీక్షల నివేదిక వచ్చేవరకు ఏ విషయం స్పష్టంగా చెప్పలేం.

-డాక్టర్ నాగేశ్వరరావు, వైద్యనిపుణులు



శాశ్వత పరిష్కారానికి కృషి : శ్రీరంగరాజపురం గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం. వివిధ రుగ్మతలతో బాధపడుతున్న రోగులతో పాటు గ్రామస్థులందరికి రక్తపూతలు, ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తాం. తాగునీటి నమూనాలు, రక్తపూతల పరీక్షల నివేదికలు వచ్చాక కలెక్టర్ వివేక్ యాదవ్ సూచన మేరకు తదుపరి చర్యలు చేపడతాం. ఇక్కడి ప్రజలు ఎలాంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారనే విషయం నివేదిక వచ్చాక వెల్లడిస్తాం.

-పద్మజ, జిల్లావైద్యారోగ్యశాఖాధికారిణి

బడుగులపై పిడుగులు

(మొదటి పేజీ తరువాయి) కూర్మవరానికి చెందిన వృద్ధురాలు, జామి మండలం కలగాడ గ్రామానికి చెందిన పశువుల కాపరి ఒకరు పిడుగు పాటుకు మృతి చెందారు.

పశువులు కాయడానికి వెళ్లి: జామి మండలం కలగాడ గ్రామానికి చెందిన బాదిరెడ్డి సన్యాశినాయుడు(51) శనివారం సాయంత్రం పిడుగుపాటుకు మృతిచెందాడు. తన పొలంలో పారపని చేసి పశువులను మేతకు తీసుకువెళ్లాడు. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో వర్షం పడుతుండడంతో పశువులను తోలుకు వస్తున్నాడు. ఈ సమయంలో పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఇతనితో పాటు పాడిగేదె కూడా మృతి చెందింది. రోజూ రైల్వేపనికి వెళ్తే ఇతను పొలం ఉభాల నిమిత్తం గ్రామంలో ఉన్నాడు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు, కొడుకు ఉన్నాడు. కుమార్తెలిద్దరికీ పొలం అమ్మి పెళ్లిళ్లు చేశాడు. కొడుకు అలమండ ప్రైవేటు జూనియర్ కళాశాలలో చదువుతున్నాడు. నిత్యం ఏదో పని చేస్తూ ఉంటాడని, ఎప్పుడూ ఖాళీగా ఉండడని గ్రామస్థులు చెబుతున్నారు. శనివారం మధ్యాహ్నం వరకు పొలంపని చేసి భోజనం చేసిన తరువాత పశువులను మేతకు తీసుకువెళ్లాడు. భార్య ఊడుపులో ఉంది. ఇతని మృతదేహాన్ని తహసీల్దార్ కె.ఆనందరావు, ఎస్.ఐ. ఎస్.రాజు సందర్శించారు.

కొడుకులకు భోజనం తీసుకువెళ్లి: కొడుకులిద్దరూ కౌలుకు తీసుకున్న పొలంలో కష్టపడుతున్నారు. వారికి భోజనం తీసుకువెళ్లిందా తల్లి. వారికి భోజనం పెట్టింది. అమ్మా వర్షం పడేటట్టు ఉంది. వేగంగా ఇంటికి వెళ్లిపో అని కొడుకులు జాగ్రత్తలు చెప్పి మరీ పంపారు. కొద్దిదూరం వెళ్లేసరికి పిడుగు మృత్యురూపంలో ఆమెను కబళించింది. లక్కవరపుకోట మండలం రంగాపురం పంచాయతీ శివారు కూర్మవరం గ్రామానికి చెందిన వృద్ధురాలు కెల్ల దాలమ్మ(67) శనివారం సాయంత్రం పిడుగు పడి మృతిచెందింది. ఈమె కొడుకులు దేముడు, గురువులు కలిసి దాసులపాలెం వద్ద పొలం కౌలుకు తీసుకున్నారు. అక్కడ ఆకుమడి దమ్ము ఉండిపోవడంతో శనివారం ఇద్దరూ వెళ్లారు. కొడుకులు ఆకలితో ఉంటారని వీరిద్దరికీ భోజనాలు తీసుకొని వెళ్లింది. ఇద్దరికీ భోజనాలు వడ్డించింది. అదే సమయంలో ఆకాశం మబ్బు పట్టి వర్షంపడే సూచనలు కనిపిస్తుండడంతో త్వరరగా ఇంటికి వెళ్లిపోమంటూ పంపారు. మార్గమధ్యంలో చెరువు గట్టు వద్దకు వచ్చేసరికి పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతిచెందింది. 68 ఏళ్ల వయసులో కూడా ఉత్సాహంగా పనిచేసే ఈమె మృతిపట్ల గ్రామంలో విషాదం అలముకుంది. విషయం తెలిసిన కొడుకులిద్దరూ తల్లి మృతదేహం వద్ద రోదిస్తున్న తీరు అందరినీ కలిచివేసింది. కొద్ది నిమిషాల ముందే భోజనం వడ్డించి పెట్టిన తల్లి ఇకలేదని తెలిసి వీరు జీర్ణించుకోలేకపోతున్నారు.

పొలం పని చేస్తూ: లక్కవరపుకోట మండలం ఖాసాపేట గ్రామానికి చెందిన బాడితబోని ఎర్నాయుడు(38) పొలం పని చేస్తూ శనివారం సాయంత్రం పిడుగు పాటుకు గురై మృతిచెందాడు. కూలి పనులు చేసుకొని జీవనం సాగించే ఇతను శనివారం వెంకట్రాయుడు పొలంలో పనికి వెళ్లాడు. మిగతా కూలీలతో కలిసి పనులు చేస్తుండగా పిడుగు పడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నాడు. పెద్ద కుమార్తెకు వివాహం కూడా అయింది. ఈమెకు మూడు రోజుల క్రితమే పాప పుట్టింది. రెండో కుమార్తెకు వివాహం చేయాల్సి ఉంది. కొడుకు సాయి ఉన్నాడు. మృతదేహాలను తహసీల్దార్ జె. రాములమ్మ, ఎస్.ఐ. ఎం.శ్రీనివాసులు సందర్శించారు.

ఖాసాపేటను వీడని విషాదం: లక్కవరపుకోట మండలం ఖాసాపేటను గత మూడు రోజులుగా విషాదం వీడడం లేదు. ఈ గ్రామంలో పిడుగు పాటుకు రెండు రోజుల వ్యవధిలో ముగ్గురు మృతిచెందడం పెను విషాదాన్ని నింపింది. గురువారం సాయంత్రం కోళ్ల రామునాయుడు, కొటాన అప్పలనాయుడులు మృతి చెందగా శనివారం సాయంత్రం బాడితబోని ఎర్నాయుడు మృతిచెందడం గ్రామస్థులను తీవ్రంగా కలచివేస్తుంది. ఒకే గ్రామంలో రెండు రోజుల వ్యవధిలో ముగ్గురు అకాల మరణం చెందడం వారిని భయాందోళనకు గురిచేసింది. ఒకే గ్రామంలో వరుసగా పిడుగులు పడడం, ముగ్గురి ప్రాణాలు బలికొనడాన్ని వీరు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇలా వరుసగా పిడుగులు పడడంపై భయాందోళనకు గురవుతున్నారు. ఈ ముగ్గురుతో పాటు దాసులపాలెం సమీపంలో కూర్మవరానికి చెందిన కెల్ల దాలమ్మ మృతిచెందడం, ఈ సంఘటన జరిగిన ప్రదేశం ఖాసాపేట పరిసరాల్లోదే కావడం విశేషం. అంటే ఖాసాపేట గ్రామ పరిసరాల్లో పిడుగుపాటుకు నలుగురు బలైనట్టయింది. ఈ గ్రామం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సొంత గ్రామం. గత మూడు రోజులుగా రోజూ సాయంత్రం 3 నుంచి 4 గంటల ప్రాంతంలో వర్షం పడుతుంది. వర్షంతో పాటు ఉరుములు, పిడుగులు పడుతున్నాయి. ఇవి ప్రాణాలను హరిస్తున్నాయి. పిడుగుల సమాచారం అధికారులకు అందుతున్నా గ్రామంలో మాత్రం అప్రమత్తం చేయలేకపోతున్నారు. ఏది ఏమైనా ఖాసాపేట గ్రామం పరిసరాల్లో పిడుగులు పడడం పట్ల గ్రామంలో ఆందోళన వ్యక్తం అవుతుంది. సాయంత్రం అయితే ఏం జరుగుతుందో, ఎలాంటి వార్త వినాలో అన్న భయం వెంటాడుతుందని గ్రామస్థులు ఒకరు వ్యాఖ్యానించడం గమనార్హం.

అప్రమత్తం చేయండి: సీఐ

పిడుగుల సమాచారం డిజాస్టర్ మేనేజ్‌మెంటు నుంచి వస్తుందని, ఈ సమాచారాన్ని పంపి గ్రామస్థులను అప్రమత్తం చేయడంలో అందరూ సహకరించాలని సీఐ బండారు రమణమూర్తి విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయిలో ఉన్న వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్యేలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళా సంఘాలు పిడుగుల సమాచారం సంక్షిప్త సమాచారానికి ప్రత్యేక రింగుటోన్ పెట్టుకొని సాధ్యమైనంత మందికి సమాచారం పంపి అప్రమత్తం చేయాలన్నారు. దీంతోపాటు ప్రతిరోజూ సాయంత్రం 3 నుంచి 4 గంటల మధ్య వర్షం పడుతుందని, ఈ సమయంలోనే పిడుగులు పడుతున్నాయన్నారు. ఈ సమయంలో ఎవరూ ఆరుబయట, చెట్ల కింద ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైతే రైతులు ఉదయాన్నే పనులు ప్రారంభించి మధ్యాహ్నం వర్షం వచ్చే సమయానికి పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు.

ఈ ఏడాదికింతే...!

(మొదటి పేజీ తరువాయి) నడుపుతుండటాన్ని బోర్డు తప్పుపట్టి గుర్తింపును రద్దు చేసింది. వాటిలో బొబ్బిలి, గంట్యాడ, పార్వతీపురం, సాలూరు, విజయనగరం ప్రాంతాల్లో ఉన్నాయి. ఒక్క విజయనగరంలోనే నాలుగు కళాశాలలున్నాయి. ఇవన్నీ 2017-18 నుంచి గుర్తింపు కోల్పాయాయి.

* కొన్ని కళాశాలలు ప్రవేశాలు లేకపోయినా బోర్డుకు రుసుం చెల్లించి గుర్తింపును కోల్పోకుండా చేసుకుంటున్న పరిస్థితి ఉంది. జిల్లాలో ఇలాంటివి పది కళాశాలలున్నట్లు అధికారులు గుర్తించారు. పార్వతీపురం, సాలూరు, గజపతినగరం, కొత్తవలస, భీమసింగి, విజయనగరంలలో ఇలాంటి కళాశాలలున్నట్లు నిర్ధారించారు. వీటిలో సింహభాగం వృత్తివిద్యా కళాశాలలు కావడం గమనార్హం. రెగ్యులర్ కళాశాలలు కూడా విద్యార్థుల సంఖ్య లేనప్పటికీ నడుస్తున్న పరిస్థితి ఉంది.

● 2017-18 విద్యాసంవత్సరంలో కొత్త కళాళాశాలలకు ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో కొత్తవలస, విజయనగరం కె.ఎల్.పురం కళాశాలలకు అనుమతి లభించింది. పూసపాటిరేగలో ప్రైవేటు కళాశాలకు అనుమతికి ఆమోదం రావాల్సి ఉంది.

కేజీబీవీల్లో కదలికేది..?: కేజీబీవీల్లో ఇంటర్ విద్య అమలు ఈ ఏడాది అటకెక్కింది. ఈ విద్యాసంవత్సరంలో అమలులేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. జిల్లాలో గరివిడి, గంట్యాడ, భోగాపరం, బొబ్బిలి డివిజినులో అమలుకు ప్రతిపాదించారు. కేంద్రం నుంచి నిధులు విషయమై అనుమతి లేకపోవడంతో నిలిచిపోయినట్లు అధికారులు వెల్లడించారు. కేజీబీవీల్లో ఎనిమిదో తరగత వరకే కేంద్రం నిధులు ఇస్తుంది. 9,10 తరగతులకు రాష్టం భరిస్తూ వస్తూంది. రాష్ట్రం భరించలేని స్థితిలో ఉండటంతో అమలుకు నోచుకోలేదంటూ అధికారులు బదులిస్తున్నారు.

తొమ్మిదికి అవసరముంది: జిల్లాలో తొమ్మిది కళాశాలలకు ఫీజుబులిటీ ఉందని ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. బోర్డు నుంచి ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. ప్రభుత్వం అనుమతిస్తే కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

- గోవిందరావు, జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి

ప్రవేశాల్లేక కళాశాలల గుర్తింపు రద్దు: దీర్ఘకాలికంగా ప్రవేశాలు లేకపోవడం, రుసుంలు చెల్లించకపోవడంతో ఎనిమిది కళాశాలలకు ఇంటర్‌బోర్డు గుర్తింపు రద్దు చేయడం జరిగింది. ఇంకో పది కళాశాలలు నడుస్తున్నా ప్రవేశాలు లేవు.

- విజయలక్ష్మి, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి, ఇంటర్‌బోర్డు.

పైడితల్లి దీక్షా రథం ప్రారంభం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు పైడితల్లమ్మవారి దీక్షారథం శనివారం ఆలయ ఈవో భానురాజా చదురుగుడి ప్రాంగణంలో ప్రారంభించారు. ఆలయ వేదపండితులు రాజేష్, అర్చకులు వెంకటరమణ, పాపారావుల మంత్రోచ్చరణ నడుమ సంప్రదాయ బద్దంగా కొబ్బరికాయ కొట్టి రథంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో భానురాజా మాట్లాడుతూ ఏటా అమ్మవారి దీక్షాదారులు పెరుగుతున్న నేపథ్యంలో మరింతగా అమ్మవారి మహత్యాన్ని చాటాలన్న ఆలోచనతో రథాన్ని ఊరేగిస్తున్నామన్నారు. ఈ రథం ఉత్తరాంధ్రలోని విజయనగరంతో పాటు విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు పర్యటిస్తాయన్నారు. భక్తులు ఈ రథం ద్వారా అమ్మవారి గొప్పతనం, తల్లి పండగ వివరాలు ప్రచారం చేస్తారన్నారు. దీక్షాదారులకు చుదరుగుడి ఎదురుగా పీఠం కూడా ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, ఆలయ సిబ్బంది రమణమూర్తి, రామారావు, శ్రీనివాసరాజు, అప్పలనాయుడు, మణికంఠ, ట్రస్ట్ బోర్డు సభ్యులు అచ్చిరెడ్డి, ఎన్.కృష్ణ, జి.గురునాథరావు, మహేష్, బి.కుమార్, గురుస్వామి పాత్రో, భాస్కరరావు పాల్గొన్నారు.



పైడితల్లి దీక్షా రథంను ప్రారంభిస్తూ పూజలు చేస్తున్న ఈవో భానురాజా తదితరులు

29న సీపీఎస్ రద్దుపై కలెక్టరేట్ వద్ద నిరసన

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దుకోరుతూ ఈనెల 29న కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష నిర్వహించనున్నట్లు ఎస్టీయూ ప్రకటించింది. శనివారం అమర్‌భవనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా అధ్యక్షులు కె.జోగారావు, ప్రధాన కార్యదర్శి డి.శ్యామ్ దీక్షకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఉపాధ్యాయులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

1న జిల్లా స్థాయి యువజనోత్సవాలు

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న ఎంఆర్ కళాశాల (అటానమస్)లో జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించనున్నట్లు యుఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.సత్యనారాయణ తెలిపారు. ఇటీవల పార్వతీపురం, విజయనగరం డివిజన్లలో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు మాత్రమే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఆ రోజు తొమ్మిది గంటలకు అన్ని ధ్రువీకరణ పత్రాలు పట్టుకొని పోటీలకు హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 08922-273768 నంబరులో సంప్రదించాలన్నారు.

సెప్టెంబరు 18 లోగా దరఖాస్తు చేసుకోవాలి

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: జిల్లాలో గుర్తింపుపొందిన అన్ని విద్యాసంస్థలు, కేంద్రీయ విద్యాలయాలు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు జాతీయ ప్రతిభా పరిశోధనా ప్రవేశ పరీక్ష నవంబర్ 5న జరుగుతుందని డీఈవో ఎస్.అరుణకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 18వ తేదీ లోగా అంతర్జాలం(ఆన్‌లైన్)లో దరఖాస్తు చేయాలన్నారు. చలానా కట్టడానికి సెప్టెంబరు 20వ తేదీ గడువు అన్నారు.

● కన్యాశుల్కానికి దీటుగా నిలబడే నాటకం మరోటి రాలేదు
● అంతకుముందు ఒరవడిలో లేని ధోరణిల్ని పట్టుకున్న వైతాళికుడు గురజాడ
● వాక్య ప్రయోగాలు, మాండలికాలు, పాత్రలు అద్భుతం
● 'ఈనాడు'తో ముఖాముఖిలో ప్రముఖ సాహితీవేత్త, నటుడు గొల్లపూడి

కన్యాశుల్కం ఓ మైలురాయి

ఈనాడు: కన్యాశుల్కం నాటకం 125 ఏళ్ల పాటు బతికిందంటే దాంట్లో ఉన్న గొప్పతనం ఏమిటంటారు?

గొల్లపూడి: 19వ శతాబ్దంలో విజయనగరానికి చెరో వైపు రెండు గొప్ప ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. పర్లాకిమిడి ప్రాంతంలో గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాషోద్యమం, ఇటు రాజమండ్రిలో వీరేశలింగం పంతులు వితంతు వివాహాల్ని ప్రోత్సహిస్తూ ఉద్యమం మొదలయ్యాయి. అదే సమయంలో దాదాపుగా ఆ రెండింటిని పట్టుకుని సమాజంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రతిబింబిస్తూ తెలుగు సాహిత్యంలోనే అనితరసాధ్యంగా కన్యాశుల్కం నాటకాన్ని రచించారు గురజాడ అప్పారావు. తరువాత వందల వేల నాటకాలు వచ్చాయి. వాటిలో మంచివీ ఉన్నాయి. కాని కన్యాశుల్కం అంత సమగ్రమైన సామర్థ్యంతో, దానికి ధీటుగా నిలబడగల నాటకం అప్పటికీ ఇప్పటికీ మరొకటి లేదు. అందుకే తెలుగు సాహిత్యంలో అదొక మైలురాయిగా నిలిచిపోయింది. ఒక్కసారి ఆలోచిస్తే 125 ఏళ్ల క్రితం ఇంత ప్రతిభ సాధ్యమా అని ఆశ్చర్యాన్ని కలిగించేంత గొప్ప నాటకం కన్యాశుల్కం..

–ఈనాడు, విజయనగరం



గొల్లపూడి మారుతీరావు


కన్యాశుల్కం నాటకాన్ని కొన్ని వేలసార్లు, లక్షలసార్లు ప్రదర్శించి ఉండొచ్చు. కాని కెమెరా ముందు సమగ్రంగా ఒక్క అక్షరం పొల్లు పోకుండా పూర్తిస్థాయిలో చిత్రీకరించడం మాత్రం ఒకే ఒక్క సారి జరిగింది. ఆ టెలీ సీరియల్‌లో 64 ఏళ్ల వయసులోను కీలక పాత్రైన గిరీశంగా నటించారు ప్రముఖ నటుడు గొల్లపూడి మారుతీరావు.. ఆయన స్వతహాగా సాహితీవేత్త, రచయిత కావడమే కాక వ్యక్తిగతంగా గురజాడ అప్పారావు అంటే ఎంతగానో అభిమానిస్తారన్నది అందరికీ తెలిసిందే.. అందుకే కన్యాశుల్కం 125 ఏళ్ల పండగ చేసుకుంటున్న నేపథ్యంలో 'ఈనాడు' ప్రతినిధి ఆయన్ను కలసి ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా అసలు కన్యాశుల్కం గొప్పతనమేమిటి..? రచనలో, పాత్రల చిత్రణలో గురజాడ ప్రత్యేకతలేంటి? ప్రస్తుత తరానికి కన్యాశుల్కాన్ని చేరువ చేయాలంటే ఏం చేయొచ్చు..? కెమెరా ముందు గిరీశంగా నటించినపుడు ఆయన అనుభవాలేంటి లాంటి విషయాలపై స్వయంగా గొల్లపూడి మారుతీరావు చెప్పిన విశేషాలేంటో మీరు చదవండి..

ఈనాడు: కన్యాశుల్కం నాటకాన్ని టెలీ సీరియల్‌గా తీసినప్పుడు మీరు గిరీశం పాత్ర వేశారు కదా.. అప్పటి అనుభవాలేంటి?

గొల్లపూడి: దాదాపు 14 ఏళ్ల కిందట రావి కొండలరావు దర్శకత్వంలో కన్యాశుల్కం నాటకం టెలీ సీరియల్‌గా తీశారు. అందులో నేను గిరీశం పాత్ర వేశాను. కాని గిరీశం ప్రాతకు మహా అయితే 32 ఏళ్లు ఉండాలి.. కాని అప్పటికి నా వయసు 64 ఏళ్లు.. అయినా నాకు మేకప్ చాలా బాగా వేశారు. దాదాపు 26 ఎపిసోడ్ల పాటు ప్రదర్శింతమైంది.. గురజాడ రాసిన కన్యాశుల్కం నాటకంలోని అక్షరం పొల్లుపోకుండా ప్రతి పాత్ర, ప్రతి వాక్యం వచ్చేలా పూర్తిగా కెమెరా ముందు తీసిన సీరియల్ కూడా మాదే.. అదో అద్భుత అనుభవాన్ని మిగిల్చింది. ఇప్పటికీ మేము చేసిన కన్యాశుల్కం టెలీ సీరియల్ క్లిప్పింగ్‌లు యూట్యూబ్‌లో దొరుకుతాయి. అలాగే ఓసారి అమెరికాలో కన్యాశుల్కం నాటకంలో బొంకులదిబ్బ సీన్ వేసినపుడు నేను గిరీశంగా, మా అబ్బాయి వెంకటేశంగా నటించాం. అదో మధుర జ్ఞాపకం..

ఈనాడు: అప్పట్లో నాటకమైతే ప్రజల్లోకి బాగా వెళుతుందని గురజాడ కన్యాశుల్కాన్ని నాటక రూపంలో తీసుకొచ్చారు.. ప్రస్తుత యువతకు దాన్ని చేరువ చేయాలంటే ఏ మాధ్యమంలో తీసుకెళితే బాగుంటుందంటారు?

గొల్లపూడి: యువతకు చేరాలంటే సినిమాగా, టీవీ సీరియల్‌గా, వెబ్ సిరీస్‌లుగాను బేషుగ్గా తీసుకురావొచ్చు.. కాని చాలా జాగ్రత్తగా వేయాల్సిన పాత్రలవి.. ఉత్తరాంధ్ర భాష, మాండలికాలు, ఇక్కడి వ్యక్తుల స్వభావాలు, యాస పలికే ఒడుపు తెలిసినవారు తప్పితే బయటివారితో చేయడం చాలా కష్టం.. మేము నాటకాన్ని చేశామంటే సహజంగా నాకు అత్యంత ఇష్టమైన నాటకం కాబట్టి ప్రతీ పాత్రపైనా పట్టుండడం, స్థానిక మాండలికాలన్నీ కొట్టిన పిండే కావడంతో గిరీశం పాత్ర బాగా చేయగలిగాను. అలాగే మిగిలిన పాత్రధారుల ఎంపికలో జాగ్రత్తలు, రావి కొండలరావు దర్శక ప్రతిభతో నాటకం చాలా బాగా వచ్చింది. అలా పట్టున్న వ్యక్తుల్ని ఎంచుకుని ఇప్పుడు చేయడం కత్తి మీద సాము లాంటిదని నా అభిప్రాయం.. ఎవరైనా చేస్తే మంచిదే..



ఈనాడు: గురజాడ తన రచనల్లో చూపిన ప్రత్యేకత ఏమిటంటారు?

గొల్లపూడి: నిజ జీవితంలో మన కళ్ల ముందు కనిపించే పాత్రల స్వభావాన్ని యథాతథంగా పొల్లుపోకుండా వారి భాషలోనే రచిస్తూ ఆనాటి సామాజిక సమస్యని అద్భుతంగా విశ్లేషించి రాసిన అపూర్వమైన నాటకం కన్యాశుల్కం.. ఒక్క మాటలో చెప్పాలంటే ఆల్ టైమ్ క్లాసిక్.. ప్రతిఒక్కరూ చదవాల్సిన, చూడాల్సిన నాటకమది.. గురజాడ ప్రత్యేకత ఏమిటంటే అంతకు ముందు ఒరవడిలో లేని అనూహ్యమైన, ఆధునిక ధోరణిల్ని పట్టుకున్న వైతాళికుడాయన.. కన్యాశుల్కంతో పాటు ఆయన రాసిన ముత్యాలసరాలు సైతం అంతకుముందు లేని ప్రక్రియలే.. ఆ విధంగా గురజాడ ఒక ట్రెండ్‌సెట్టర్.. అంతటి స్థాయిలో మళ్లీ అలాంటి ట్రెండ్ సెట్ చేసే రచనలు లేవు. గురజాడ ఒక్క తెలుగులోనే కాదు ఆంగ్ల, సంస్కృత భాషల్లో సాహిత్యాన్ని బాగా చదువుకున్నారు.. వాటిలో ఆయనకి ఉన్న పట్టు అపారం.. కన్యాశుల్కంలోను ఆంగ్ల పదాలు చూసినవారికి అది ఇట్టే అర్థమవుతుంది.

ఈనాడు: మీరు ఎన్నో దేశాల్లో నాటకాల్ని చూశారు.. వాటిపై అధ్యయనం సైతం చేశారు.. ప్రస్తుతం ఇతర దేశాల్లో నాటకరంగానికి ఆదరణ ఎలా ఉందంటారు?

గొల్లపూడి: విదేశాల్లో నాటకాలకు ఆదరణ అద్భుతంగా ఉంది. ప్రధానంగా ఇంగ్లండులో 400 ఏళ్ల కిందట రాసిన నాటకాలు ఇప్పుడు వేసినా ఎగబడి మరీ చూస్తారు. ఉదాహరణకు షేక్స్పియర్ 420 ఏళ్ల క్రితం రాసిన 'యాజ్ యు లైక్ ఇట్' నాటకాన్ని ఇప్పటికీ ఆనందంగా ఆస్వాదిస్తారు. షేక్స్పియర్ పుట్టిన ఊరిలోనే నేను ఆ నాటకాన్ని చూశాను. వాళ్ల నాటకాలు వాళ్ల ధోరణిలో గొప్పవి.. మన నాటకాలు మన ధోరణిలో గొప్పవి.. అక్కడ నిత్యం నాటక ప్రదర్శనలు జరుగుతాయి. ఇక్కడ అడపాదడపా సాగుతాయి. అంతే తేడా.. కాని ఇప్పటికీ ప్రదర్శిస్తే రాణించే నాటకం కన్యాశుల్కం.. అయితే మనదేశంలో అంత ప్రొఫెషనల్‌గా నాటకాలు ప్రదర్శించేంతగా ఆధునిక నాటకరంగం నిలదొక్కుకోలేదు. దానికి కారణాలు అనేకం.

ఈనాడు: కన్యాశుల్కంలో పాత్రల చిత్రణ, వాక్య ప్రయోగాలు ఎలా ఉన్నాయంటారు?

గొల్లపూడి: గురజాడ కన్యాశుల్కం రాసిన తీరు చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే.. వాక్య ప్రయోగాలు, మాండలికాలు, ప్రతీ పాత్రల చిత్రణ అద్భుతం అన్నది చాలా చిన్నమాట.. ఆ రోజుల్లో వైదీకుడైన అగ్నిహోత్రావధానులకి, నియోగి బ్రాహ్మణుడైన రామప్పపంతులుకి మాటలో తేలే తేడా కూడా విడిచిపెట్టకుండా రాశారాయన.. గురజాడ సమాజాన్ని ఎంతో లోతుగా అధ్యయనం చేసిన తరువాతే రాశారని స్పష్టంగా తెలుస్తుంది. 1897లో వచ్చిన కన్యాశుల్కం తొలి ప్రతిలో మధురవాణిది ఇంత సమగ్రమైన పాత్ర కాదు.. 1907లో రెండో ప్రతి విడుదలైనప్పుడు అవసరాన్ని గుర్తించి మధురవాణి పాత్రని మెరుగులు దిద్ది మార్చి రాశారు గురజాడ. రెండూ ఆదరణ పొందాయి.. పొందుతున్నాయి. తెలుగు భాష, సాహిత్యం బతికి ఉన్నంతకాలం ఆదరణ పొందుతాయి..



కనాశుల్కం 125 ఏళ్లు

విమానాశ్రయ లేఅవుట్లను తక్షణమే పూర్తిచేయాలి: కలెక్టరు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: భోగాపురం విమానాశ్రయానికి పెండింగ్‌లో ఉన్న 190 ఎకరాల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. శనివారం తన ఛాంబర్లో విమానాశ్రయం నిర్మాణానికి సంబంధించి భూసేకరణ, పునరావాస చర్యలపై సంయుక్త కలెక్టర్ శ్రీకేష్ లఠ్కర్‌తో కలసి అధికారులతో సమీక్షించారు. భూసేకరణకు సంబంధించిన లేఅవుట్లను నాలుగురోజుల్లో పూర్తిచేయాలని రోడ్లు భవనాలశాఖ ఎస్ఈ కాంతిమతికి సూచించారు. భూసేకరణలో గ్రామీణ నీటి సరఫరా పథకాలు తొలగించడానికి, ప్రత్యామ్నాయంగా పథకాల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణలో రికార్డులు పక్కాగా ఉండాలన్నారు. తప్పులు జరగకుండా పారదర్శకంగా ఉండేలా చూడాలన్నారు. నిర్వాసితులకు ప్యాకేజీ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసమూర్తి, భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్లు టి.అనిత, బాల త్రిపురసుందరి పాల్గొన్నారు.

రూ.30 లక్షల విలువైనచేప పిల్లలు నీటిపాలు

● పెద్దచెరువుకు గండితో అపారనష్టం
● 1500 ఎకరాల్లో పంట నష్టం



చేపపిల్లలు బయటకు వెళ్లకుండా వలలు వేస్తున్న మత్స్యకారులు

కొమరాడ, న్యూస్‌టుడే: కొమరాడ మండలం కోటిపాం పరిసర ప్రాంతాల రైతులకు సాగునీరు అందించే పెద్దచెరువుకు శుక్రవారం భారీ గండి పడింది. ఇటీవల కురిసిన వర్షాలకు సుమారు 15 ఎకరాల విస్తీర్ణంలోని చెరువు నిండుకుండలా మారింది. ఇక సాగుకు డోకా లేదని అనుకుంటుండగా గండిపడింది. ఈ చెరువు కింద 1,500 ఎకరాల ఆయకట్టు సాగవుతుంది. ఈ భూముల్లో ఇసుక మేటలు వేసింది. భవిష్యత్తులో వ్యవసాయం చేసుకోలేని పరిస్థితులు తలెత్తాయి. చెరువులో రూ.30లక్షలు విలువైన చేపపిల్లలు పెంపకానికి విడిచిపెట్టారు. నీరు బయటకు పోవడంతో ఈ చేప పిల్లలన్నీ నష్టపోయినట్లయ్యింది. రెవెన్యూశాఖ యంత్రాంగం తహసీల్దారు ఆవాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో నష్టాన్ని అంచనా వేస్తోంది. గండి పూడ్చేందుకు జలవనరులశాఖ తాత్కాలిక చర్యలను చేపట్టింది. 2 వేల ఇసుకబస్తాలతో గండిని పూడ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. గతంలో ముందెప్పుడు ఇటువంటి నష్టాన్ని చెరువు కింద ఆయకట్టు భూములు చూసి ఎరగమని రైతులు చెప్తున్నారు. రైతులకు ప్రత్యామ్నాయం చూపి ఆదుకోవాలని కోరుతున్నారు.

విద్యాలయాల అభివృద్ధితో ప్రగతి



అలక్‌నారాయణ గజపతిరాజు చిత్ర పటం వద్ద జ్యోతి వెలిగించి నివాళులు అర్పిస్తు న్న సునీలాగజపతిరాజు

డెంకాడ, న్యూస్‌టుడే: చింతలవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అలక్‌నారాయణ గజపతి రాజు 115వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఐఐటీ డైరక్టర్ కె.ఎన్.సత్యనారాయణ, మాన్సాస్ గవర్నింగ్ బాడీ మెంబర్ అధితి అశోక్ గజపతిరాజు, అశోక్‌గజపతిరాజు సతీమణి సునీలా గజపతిరాజు, మాన్సాస్ కరస్పాండెంట్ డాక్టర్ డి.ఆర్.కె.రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.ఎల్.రాజు హాజరయ్యారు. కళాశాలలో అలక్‌నారాయణ గజపతిరాజు చిత్రపటం వద్ద అతిథులు జ్యోతి వెలిగించి నివాళులు అర్పించారు. అనంతరం మాన్సాస్‌డేను పురస్కరించుకొని ముఖ్యఅతిథి కె.ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ రెండు దశాబ్దాల కిందట కేవలం ఐదు ఐఐటీ విద్యాలయాలు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం అవి 23కు చేరుకున్నాయన్నారు. గొప్ప విద్యా విధానానికి సాంకేతిక విద్యతో పాటు ఆర్ట్సుకు సంబంధించిన విద్యాలయాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సాంకేతిక విద్యా ప్రమాణాలు, ప్రస్తుత విద్యా విధానాలు గురించి వివరించారు. ముఖ్య అతిథిని దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికన అందజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డి.జె.జె.రామచంద్రరాజు, డాక్టర్ వై.ఎం.సి.శేఖర్, రంగరాజు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. రీసెర్చ్ డవలప్‌మెంట్ బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన: ఈ సందర్భంగా కళాశాలలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా రీసెర్చ్ డవలప్‌మెంట్ బ్లాక్ నిర్మాణానికి ఐఐటీ డైరక్టర్ కె.ఎన్.సత్యనారాయణ, సునీలా గజపతిరాజు, అధితి గజపతిరాజు, కరస్పాండెంట్ డాక్టర్ డి.ఆర్.కె.రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.ఎల్.రాజు తదితరులు శంకుస్థాపన చేశారు. కళాశాల జాతీయసేవా పథకం ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. కళాశాల ఈసీఈ విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో చింతలవలస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బూట్లు, బ్యాగులు, బెల్టులు, టైలు పంపిణీ చేశారు.

రేపు కేంద్రమంత్రి అశోక్ పార్వతీపురం రాక

పార్వతీపురం, న్యూస్‌టుడే: కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు సోమవారం పార్వతీపురం పట్టణ పరిధిలో పర్యటించనున్నారని శాసనమండలి సభ్యుడు ద్వారపురెడ్డి జగదీశ్వరరావు తెలిపారు. శనివారం ఇక్కడపార్టీ కార్యాలయంలో నాయకులతో కలసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రప్రభుత్వం రూపొందించిన 'సంకల్ప సే సిద్ధి" కార్యక్రమాన్ని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ ఉద్యానవన కళాశాలలో జరిగే ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు, రాష్ట్ర మంత్రి సుజయకృష్ణరంగారావు పాల్గొంటారన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తెదేపా నాయకులు కోలా వెంకటరావు, బి.సీతారాం, దొగ్గమోహనరావు తదితరులు పాల్గొన్నారు.